# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





దీనజన బాంధవుడు ఎన్టీఆర్.. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి


అనంతపురము | సంపుటి:02 | సంచిక:139 | ఆదివారం | జనవరి 19 , 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


# ఇవి చట్టానికి సంకెళ్లేనా..?



-నాలుగో సింహం నవ్వుల పాలవుతోంటే...
-నేరమయ అవినీతి మరకతో నడి వీధిలోకి వస్తుంటే..
-చట్టాన్ని చక్కగా చూడాల్సిన వారికే చీవాట్లు పడుతుంటే..
-రాజకీయ చట్రం లో పావులుగా మరి...
-పరువుకే పరువు పోయేలా పరిస్థితి ఉంటుంటే..
-ఐపీఎస్ లంటే ఇంత అన్యాయమా అన్నట్లుగా..
-ఇక సామాన్యులిచ్చే గౌరవం లభిస్తుందా..
-ముష్టి కోసం ఇంతటి దాష్టి కం అవసరమా..
-ఐపీఎస్ లకే దండన పడుతుంటే వీరేలా దండిస్తారు...
-దేశం సిగ్గుపడుతోందా... సిగ్గు పడాల
-కాదంబరి తో ఖాకీలకు చుక్కలు మొదలైనట్లేగా..
-ఐజి డీఐజీ డీజీ లే అల్లరి పాలు అవుతుంటే...
-ఇంకెక్కడి పోలీస్...ఇంకెక్కడి ప్రజానీకం...
-ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ కు పరాకాష్ట కాదా...
-పోలీసన్న మీ జీవితమేమిటన్నా ఇలా...
-ఎందుకన్నా ఇలా దిగజారి పోయారు...
-మీ వ్యవస్థ కే కళంకితం తెచ్చారు గా అన్నలు ...
-ఈ సమాజానికి చీకటి రోజులు వచ్చినట్లే...
-మీ స్వామి భక్తి పాడుగాను
-అధికారం ఆశాస్వితం... మీరు శాస్వితమన్నది మరిచితిరే...
-మంచి చెడు దేవుడికెఱుక మీ మచ్చ తీసిపోనిది గా..
-న్యాయమా నీవెక్కడున్నావ్..
-ఇది ఆరంభమే ...అంతం కాదు...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశంలో రాజజీయ,అధికార వ్యవస్థ లతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయల పాలనను గుర్తు తెచుకుంటారని స్వాతంత్ర్య ము రాక మునుపే చక్రవర్తి రాజగో పాలాచారి నొక్కి ఒక్కాణించి యున్నాడు.సరిగా ప్రస్తుత పరిస్థితి చూస్తే ఇక్ రాబోవు కాలం లో పూర్వపు పరిస్థితిని ప్రజలు గుర్తుచేసుకుని మనోవేదనకు గురికాక తప్పదేమో అన్న ప్రమాదం లేకపోలేదు. కారణం ప్రజాస్వామ్య వ్యవస్థ కు పాడు రోజులు వచ్చి పడుతున్న యెమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలా ఎందుకు అంత విపరీతంగా అనే పరిస్థితి ఏర్పడిందా అన్న ప్రశ్న కూడా ఉత్పన్నం కావచ్చు..ఏమిటా పరిస్థితి అంటే...ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభాలున్నాయి అందులో మొదటిది లెజిస్లేటివ్, రెండవది ఎగ్జిక్యూటివ్ మూడవది జుడీషియారీ.ఈ మూడు రాజ్యాంగబద్ధమైన మూడు స్తంభాలు.మొదటిది శాసనసభ ( పార్లమెంట్ యొక్క ఉభయ సభలు, అలాగే రాష్ట్ర స్థాయిలో అసెంబ్లీ, కౌన్సిల్ )రెండోవది సర్కారు వారి వివిధ అధికార విభాగాలు ( ఆయా శాఖ మంత్రులతో కలుపుకొని) .మూ డోది న్యాయవ్యవస్థ. నాలుగో స్తంభం జర్నలిజం. అంటే నిర్భయంగా సత్య అసత్యాలని బట్టబయలు చేయగలిగే జర్నలిజం వ్యవస్థజర్నలిజం అనగానే కొంత గవర్నమెంట్ , కొన్ని ప్రైవేటు యాజమాన్యంలో , కొంత ఇండిపెండెంట్ మరియు సిటిజెన్ ల ద్వారా సపోర్ట్ చేయపడే NGO సంస్థలు ఇలా రకరాకాలుగా ఉన్నాయి. ఈ నాలుగు స్తంభాలలో ఒక న్యాయవ్యవస్థ మినహాయిస్తే మిగిలిన మూడు వ్యవస్థలు కూడా నిత్యం ప్రజాక్షేత్రం లో నిద్ర లేచింది మొదలు నిద్ర పోయే వరకు నిరంతరం ఏదో ఒక రకంగా ప్రజలతో మమేకమై ఉండాల్సిందే. ఈ మూడు వ్యవస్థలు గాడి తప్పినప్పుడే న్యాయవ్యవస్థను ఆశ్రయించాల్సి వస్తుంది. అక్కడే వెలువడే నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉండి తీరుతుంది.ఇది సాధారణంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో జరిగే తీరు.

కానీ ప్రతిదీ కూడా న్యాయవ్యవస్థను ఆశ్రయిస్తేకానీ న్యాయం దొరకని పరిస్థితి ఉంది. పలుకుబడి ఉన్నోడికి తప్ప పేదలకు న్యాయం అన్నది అందని ద్రాక్షలాగా తయారు అయ్యింది. ఇలా ఎందుకు అంటే ఈ రోజు జరుగుతున్న పరిణా మాలు ఆ విదంగా ఉన్నాయి.దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో లేని విదంగా ఒక నవ్యాంధ్ర ప్రదేశ్ లోనే పోలీస్ వ్యవస్థ అవినీతి మరక అంటించుకుని అభాసు పాలవతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఐపీఎస్ అంటే ఇంతలా దిగజారి పోతారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఒక సాధారణ పోలీస్ ఏదయినా తప్పు చేసి సమాజంలో దోషిగా ఉండచ్చు. అకుంఠిత దీక్ష,కఠోర శ్రమ అలుపెరుగని పోరాటం తో దేశంలో నే పేరున్న వరుసలో ఉండే ఐపీఎస్ లు ఇలా రాజకీయ వికృత క్రీడలో పావులుగా మారుతున్నారనే ప్రచారం జరగడం అసాధారణ విషయం కాదు. ఐపీఎస్ లు ఎన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నారు... ఎందరో ప్రాణాలు పోగొట్టుకున్నారు.కానీ ఇలా పరువు తక్కువ పనులు చేసారనే అపవాదు మూట గట్టుకోలేదు.

మిగతా 2లో




## ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

### -కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది
### -ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది
### -ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,మైదుకూరు :

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్ రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు.

మిగతా 2లో

## తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

-రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

-మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కుదిరిన ఒప్పందం

-హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్న రేవంత్ రెడ్డి

2

## భాయ్ తలుచుకుంటే బోలెడు అక్రమాలు..

పూర్తి వివరాలు వచ్చే సంచిక లో...

-భాయ్ కి అండగా ఓ బో***గాడు అండ..
-వాడి వాయిస్ వింటే వణికి పోవాలంటా..
-విఎంసీ కూడా విస్తు పోవాల్సిందే నట...
-దర్గా భూముల్లో దగా.. దగా...
-ఏ షెడ్ వేయాలన్న భాయ్ కి సలామ్ కొట్టాల్సిందే నట..
-భాయ్ కి భారీగా ముడుపులు ఇస్తే చాలట..
-భాయ్ భరోసా ఇస్తే భలే భలే ..
-భాయ్ కి అంతా బానిసలుగా ఉండాల్సిందేనా..
-మరెందుకు బోర్డులు వెలసాయో భాయ్ కే ఎరుక..
-టైల్స్ మాటున ఈ తతంగం ఏమిటో...
-ఈ తతంగం లో ఆ తిమ్మిరోడి ఢైతిక్క లేమిటో...
-తన్నులు తిన్నా తిక్క కుదరకపోయే...
-మున్సిపల్ అధికారులు ములాఖత్ అయ్యారా...
-భాయ్ పెట్టె ముష్టి కోసం మౌనంగా ఉంటారా...
-భాయ్ వెనుక ఉన్న బడాబాబులెవరో ...
-ఈ అక్రమాలపై బుద్ధుడి మాటేమిటో మరి...
-ముడుపులు అందితే బుద్ధం శరణం గచ్ఛామి నేనా..
-బెజవాడ పశ్చిమలో కట్టడాల పాపం పుణ్యం ఎవరిదో..
-ఆ వాయిస్ లు ఈ సత్యాన్వేషి ల సైలెంట్ వెనుక ఉన్న సత్యమేమిటీ...
-భాయ్ కి బానిసలు గా భాయ్ బోలే నమస్తే అంటున్నారా...
-దోచుకో భాయ్ బాహాటంగా అంటుంటే..
-నాడు వైసీపీ నేడు కూటమి అయినా భాయ్ కి సలామ్ కొట్టాల్సిందేనా..
-కార్పొరేటరైన భాయ్ అంటే భయపడాలా... లేక భాయ్ భాయ్ అంటున్నారా...
-ఎవరీ భాయ్...ఏమిటీ భాయ్ సామ్రాజ్యం...

## నంబూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం పరిశీలన

స్వచ్ఛ కార్మికులకు సత్కారం

చెత్త రవాణా వాహనం ప్రారంభించి,

స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

2



ప్రజాభూమి

## వారికీ ఉచిత మంచినీరు, ఉచిత విద్యుత్ ఇస్తాం: అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ:ఆమ్ ఆద్మీ పార్టీని మరోసారి గెలిపిస్తే ఢిల్లీలో నివసించే వారికి ఉచిత విద్యుత్, ఉచిత తాగునీటిని అందిస్తామని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. శనివారం నాడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఢిల్లీలో అద్దెకు ఉండేవారికి కూడా ఉచిత విద్యుత్, తాగునీటిని అందిస్తామన్నారు. ఇదివరకు అద్దెదారులకు ఈ ప్రయోజనం అందలేదన్నారు. ఇక ముందు ఇస్తామన్నారు.ఢిల్లీలో నివసిస్తున్న చాలామంది అద్దెదారులు పూర్వాంచల్‌కు చెందినవారు అన్నారు. వారిలో చాలామంది నిరుపేదలు అని తెలిపారు. వారు ఎలాంటి సబ్సిడీలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఈ సమస్యను తాము పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు. ఇందులో భాగంగా తాము మళ్లీ అధికారంలోకి వస్తే అద్దెదారులకు కూడా ఉచిత తాగునీరు, ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు.

# ఇవి చట్టానికి సంకెళ్లేనా..?

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక సంక్షోభాలు చవి చూసిన సందర్భాలు ఉన్నాయి.అనునిత్యం ఫ్యాక్షన్ తో రగిలి పోయి ఎక్కడ ఎప్పుడు ఏ తుపాకీ పేలుతుందో ఎక్కడ ఏబాంబ్ లు పేళతాయో ఎక్కడ ఎవరి తల తెగి పడుతుందో తెలియని వైచిత్రి లో కూడా ఐపీఎస్ లు ఎంతో సమర్ధవంతంగా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. పీడితప్రజల కోసం నక్షలిజం ఉధృతం గా ఉన్న రోజుల్లో ఎక్కడ ఏ మైన్స్ పేలి ఎంత మంది ప్రాణాలు గాలిలో కలిసి పోతాయో తెలిసి కూడా ఐపీఎస్ లు దీటుగా ఎదుర్కొని అన్నిటికీ జవాబు ఇచ్చే స్థాయి నుంచి ఆడవారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుంచి,స్థాయికి మించి ప్రవర్తించి తప్పులు చేసారా లేదా అన్నది తరువాత సంఘతి ఇప్పుడు సమాజంలో తప్పుడు అధికారులు గా ముద్ర వేసుకుని ఉంటే పోలీస్ వ్యవస్థ ప్రతిష్ఠ దిగజారి పోతుంది. ముంబయ్ నటి కాదంబరి జైత్వాని కథ తో మొదలైన ఐపీఎస్ ల అరెస్ట్ ల పర్వం నాటి ఎంపి నేటి ఉప సభాపతి కేసు వరకు జరుగుతున్న పరిణామాలు చూస్తే ఈ సంకేల్లు చట్టానికేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏ వ్యవస్థ తప్పు దారిలో నడిచిన అమ్మో సంకెళ్లు తప్పవని భయపడే సమాజం ఆ సంకెళ్ళ కే బేడీలు పడే దుస్థితి దాపురించడం అంటే ఇంత కన్నా దుర్మార్గపు పనులు ఉన్నాయా అని అనుమానం కలుగుతోంది. ఏ రోజు ఏ ఐపీఎస్ పై ఆరోపణలు వస్తాయో ఎవరు కటకటాలు లెక్కిస్తారో తెలియని అయోమయ స్థితిలో ఐపీఎస్ లు ఉన్నారని ఆలోచన చేస్తేనే దేశం సిగ్గు పడాలా లేదా అన్నది ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్వామి భక్తి రాజకీయ పార్టీలు వేసే ముష్టి పదవుల పందేరం లో పావులుగా మారి ఎంతో ప్రతిష్టాత్మక మైన ఐపిఎస్ తమ పరువు పోయే పరిస్థితికి దిగజారి పోయేలా ప్రవర్తించార నే ప్రచారం జరుగుతుంటే పరువుకే పరువు పోలేదా అన్న ప్రచారం జరుగుతోంది. ఒక ఐపీఎస్ కావాలంటే ఎంతటి కష్టమో ఆ ఐపీఎస్ కు ఈ సమాజంలో ఉన్న పరువు ప్రతిష్ట ఎంత గొప్పదో తెలిసిందే కూడా నిజంగా పాపం చేశారో లేదో అన్నది న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పటికీ నేడు ప్రజల దృష్టిలో ఇలా పరువు దిగజార్చు కునే పరిస్థితి రావడం ,ఐపీఎస్ లపై పడ్డ మచ్చ చెరిగి పోని విదంగా పరిస్థితి తయారవ్వడం అనేది యావత్ భారతావని జీర్ణించుకోలేనిది. ఎందుకిలా ఈ పరిస్థితి కి ఐపీఎస్ లు దిగజారి పోయారా లేక డిగాజార్చేచేసేరా అన్నది వారికే తెలియాలి. ప్రస్తుత పరిస్థితి చూస్తే ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో పడిందా అన్న అనుమానం కలుగుతోంది. ఇలాంటి దుస్థితి నుంచి ఎంతో ప్రతిష్టాత్మకమైన పోలీస్ వ్యవస్థ ఎప్పుడు తన పరువు నిలబెట్టుకుం టుందో చూడాలి మరి.

# ఎన్టీఆర్ స్పూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

మొదటిపేజీ తరువాయి

బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని చంద్రబాబు అన్నారు.సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపె ట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు. వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమే కడప జిల్లా వైసీపీ నేతలు కథలు చెప్పారే కానీ చేసిందేమీ లేదు. టీడీపీ చేసిన అభివృద్ధి మినహా వారు ఏమీ పట్టించుకోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. భవిష్యత్ లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా తయారవుతుంది. వరి కంటే పండ్ల తోటలు వేసుకుంటే నాలుగింతలు లాభం వస్తుంది. అరటి, కమలా తోటలకు ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్ కి 90 శాతం సబ్సిడీ ఇస్తే దాన్ని తీసేశారు. మేము వచ్చాక మళ్లీ సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాము. ఒకప్పుడు కడపలో ముఠా కక్షలు ఉండేవి. ముఠాలను పూర్తిగా అణిచివేసిన పార్టీ తెలుగుదేశం. కడప ఎయిర్ పోర్టుకు రూ. 250 కోట్లతో టన్నెల్ కడుతున్నాము. అప్పట్లో నేనే రన్ వే, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాను. గత ఐదేళ్లో ఒక్క ఫ్లైట్ రాలేదు. ఇకపై కడప ఎయిర్ పోర్టు నుంచి ఎక్కడికైనా వెళ్లిరావచ్చు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటి. ఈ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ. 80 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తాము. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు విషయంపై ఆలోచన చేస్తాను. గత పాలకులు ఐదేళ్లు మాటలు చెప్పారు. రాజోలు ఆనకట్టకు ఒక తట్ట మట్టి వేయలేదు. రాజోలిబండ ఆనకట్ట అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. సీమ రైతాంగం మీసం తిప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయిఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను . పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ. 12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరం కృష్ణా అనుసంధానం చేశాం. కృష్ణా డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరం-బనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయమని చంద్రబాబు చెప్పారు.రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేయూతకేంద్ర సాయంతో ఏపీ అభివృద్ధి పట్టాలెక్కింది. ఏపీ ప్రజలు 21 పార్లమెంటు సీట్లు గెలిపించారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ వచ్చింది. రూ. 50 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను మూడేళ్లలో పూర్తిచేస్తాం. రూ. 70 వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నారు. 12.94 శాతం వృద్ధి రేటు సాధించాము. దీన్ని 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. టీడీపీకి ఒక చరిత్ర ఉంది. నేషనల్ ఫ్రంట్ ను ఎన్టీఆర్ ను అధికారంలోకి తెచ్చారు. ఎన్డీఏ కన్వీనర్ గా నేను ఇద్దరు ప్రధానుల నియామకంలో ముఖ్యపాత్ర పోషించాను. ఎన్డీఏ వన్ లో వాజ్ పేయి గారికి సహకరించి సమైక్యాంధ్రను అభివృద్ధి చేశాము. ఎన్డీఏ 2 లో ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేశాము. ఇప్పుడూ పనిచేస్తున్నాము. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది. తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలనేది నా సంకల్పం. కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ పెద్ద పీటకోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు సృష్టించింది. నారా లోకేష్ టీడీపీ జాతీయ కార్యదర్శి అయ్యాక కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రూ.130 కోట్లతో కార్యకర్తల బీమా, సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. మిమ్మల్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాము. తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణ సమానం. అవినీతిపై ప్రశ్నించిన ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను బలితీసు కున్నారు. ఆ కార్యకర్తల స్ఫూర్తి తెలుగుదేశానికి శ్రీరామ రక్ష. నేను ఏ పనిచేసినా ముందుగా కార్యకర్తల గురించి ఆలోచన చేస్తాను. ఎన్టీఆర్ స్ఫూర్తితో కార్యకర్తలు ఇంకా వేగం పెంచాలి. మొన్నటి ఎన్నికల్లో ఒక చరిత్ర సృష్టించాం. కడప జిల్లాలోనూ 10కి ఏడు గెలిచాం. కడప పార్లమెంటులో 7కి ఐదు గెలిచాం. ఇంకొంచెం కష్టపడితే కడప పార్లమెంటు స్థానం కూడా మనకే దక్కేది. ఈసారి ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 సీట్లు గెలవాలి. గడిచిన ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. విర్రవీగిన నియంతలు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్టీఆర్ మరణించి 29 ఏళ్లయినా ఆయనపై ప్రజల్లో అభిమానం అలాగే ఉందంటే ఆయన చేసిన మంచి పనులు కారణం. ఎన్టీఆర్ గారి 29వ వర్ధంతి సందర్భంగా కార్యకర్తలు... పేదరికం లేని సమాజం కోసం నిరంతరం పనిచేస్తామని సంకల్పం చేయాలి. శ్రీనివాస రెడ్డి నాయకత్వంలో కడపలో 6 నెలల్లో పార్టీ కార్యాలయం పూర్తిచేస్తాం. ఆగస్టు 15 నాటికి కడపలో పార్టీ ఆఫీస్ ప్రారంభిస్తాము. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని మైదుకూరులో ప్రారంభిస్తున్నాము. ప్రతి నెలా 3వ శనివారం రాష్ట్రమంతటా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆలోచనలు బాగుంటాయి. అందరం కలిసికట్టుగా స్వచ్ఛాంధ్ర సాధిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

# నంబూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,నంబూరు:-

గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , పొన్నూరు శాసన సభ్యులు దూళిపాళ్ల నరేంద్ర పాలుపంచుకున్నారు.నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త వివిధ నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగి స్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి చూపారు.

తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు.ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి విడతగా గ్రామ స్థాయిలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

# తెలంగాణలో భారీ పెట్టుబడులకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

### రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన సింగపూర్ సంస్థ

### మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కుదిరిన ఒప్పందం

### హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్న రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ఎస్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఈ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది.సింగపూర్‌లోని ఎస్‌టీటీ డేటా సెంటర్స్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంవోయూపై ఎస్‌టీటీ సీఈవో బ్రూనో సంతకాలు చేశారు. ఎస్‌టీటీ ఇప్పటికే హైటెక్ సిటీలో ఓ డేటా సెంటర్‌ను నిర్వహిస్తోంది. ఇప్పుడు ముచ్చర్లలోని మీర్‌ఖాన్‌పేట్‌లో మరో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ డేటా సెంటర్ హబ్‌గా మారుతోందన్నారు. ఎస్‌టీటీ డేటా సెంటర్ నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు.

## వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్రైవేటీ కరణ ఆగింది: అమర్ నాథ్

ప్రజాభూమి,విశాఖ

వైసీపీ వల్లే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తొలి నుంచి కూడా తమ అధినేత జగన్ వ్యతిరేకమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైసీపీ అండగా నిలబడిందని తెలిపారు. అప్పులు కూడా తీర్చలేని పరిస్థితిలో స్టీల్ ప్లాంట్ ఉందని అమర్ నాథ్ చెప్పారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని తెలిపారు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ అప్పులకే సరిపో తుందని చెప్పారు. వైజాగ్ సభలో మోదీ ప్యాకేజీని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ప్యాకేజీ వెనుక మతలబు ఏమిటని అడిగారు.

## ఎన్టీ ఆర్ కు నివాళులర్పించిన టీడీపీ చైర్మన్

ప్రజాభూమి పలాస :

నిరుపేద జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఏపీ టీడీపీ చైర్మన్ వద్ద బాబురావు సీనియర్ నాయకులు అన్నారు శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ పలాస సంత మైదానంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారం అంటే పేదల జీవితాలను మార్చే ఎందుకు వచ్చిన అవకాశమని ఎన్టీఆర్ పలికిన మాటలని గుర్తు చేసుకున్నారు



# పరిశుభ్రమైన వాతావరణం ద్వారానే ప్రజారోగ్యం పరిరక్షణ సాధ్యం

ప్రజాభూమి పలాస:

పరిశుభ్రమైన వాతావరణం ద్వారానే ప్రజారోగ్యం పరిరక్షణ సాధ్యమని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు మరియు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ అన్నారు. శనివారం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు, ఇతర సిబ్బందితో కలిసి ఆయుర్వేదిక్ హాస్పిటల్ మరియు సచివాలయం, అంగన్వాడి తదితర ప్రాంతాల్లో జంగల్ క్లియరెన్స్, కాలువల్లో పూడిక తీతలు తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీను, లావేటి శంకర్, పాలిన చంద్రయ్య, పాలిన మోహన్ రావు, రత్నాల తుంభనాదం, దుర్యోధన, రాజు, సూరి, అప్పలస్వామి, కామేష్, చెంచు , నరేష్, వెంకట్ రావు, రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# వాడ..వాడల ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**తెలుగు ప్రజల ఆత్మబంధువు ఎన్టీఆర్!**
**అన్న ఎన్టీఆర్ ది మరణం లేని జననం!**
**ప్రజల వద్ద పాలన చేసిన నాయకుడు ఎన్టీఆర్!**
**మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత!**
**ప్రజాభూమి,జి.కొండూరు**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎన్టీఆర్ 29 వ వర్ధంతి సందర్భంగా మైలవరం నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో పాల్గొని,ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జి.కొండూరు:మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.జి.కొండూరులోని పంజా సెంటర్లో అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై టిడిపి అంటూ నినదించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ చేసిన సేవలను వివరించారు.బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడిన పార్టీ అన్నారు.అన్న ఎన్టీఆర్ క్రమశిక్షణ, విలువలతో కూడిన రాజకీయాలను నేర్పించారని అన్నారు.నేడు అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు నాయుడు పార్టీని నడిపిస్తున్నారని పేర్కొన్నారు.అందరూ అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల), తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కొండపల్లి:**స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఈ సందర్భంగానే కొండపల్లి బి కాలనీలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి శాసనసభ్యులు కృష్ణప్రసాదు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలకు పునాది వేసిన మహోన్నతుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.ఆ మహానుభావుని ఆశయాలు సాధన దిశగా తెలుగుదేశం పార్టీ నేడు ఏపీలో పాలన కొనసాగిస్తోందన్నారు. పాలనలో ఎన్నో సంస్కరణలు అమలు చేశారని అన్నారు. స్త్రీలకు ఆస్తిహక్కు కల్పించారని అన్నారు. జోహార్ ఎన్టీఆర్ అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం:**ఇబ్రహీంపట్నంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. అన్న ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ చేసిన సేవలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఎన్టీఆర్ ఎన్నో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. ముఖ్యంగా పేదల సంక్షేమంతో పాటు ఉమ్మడి ఏపీ సమగ్ర అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ ఏర్పాటుతో తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారన్నారు. జోహార్ ఎన్టీఆర్, జై టీడీపీ అంటూ నినదించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

**గుంటుపల్లి:**తెలుగువారి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా స్వర్గీయ ఎన్టీఆర్ చాటి చెప్పారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గౌరవ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ కిలో రెండు రూపాయలకు బియ్యం పథకంతో పేదలకు సంక్షేమ పథకాల అమలుకు అన్నఎన్టీఆర్ బీజం వేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గొల్లపూడి:**గొల్లపూడిలోని వన్ సెంటర్లో విశ్వవిఖ్యాత స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. మహానుభావుడు అన్న ఎన్టీఆర్ చేసిన సేవలను స్మరించుకునేందుకు గొల్లపూడి వన్ సెంటర్ తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పోటెత్తింది.విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని),మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి గజమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ నినదించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ పార్టీని స్థాపించిన తొమ్మిది మాసాల్లోనే అధికారంలోకి తెచ్చిన గొప్పనేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారు తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను వివరించారు. నేడు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ సిద్ధాంతాలకు అనుగుణంగా పాలిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల),టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గూడపాటి పద్మశేఖర్, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రతే-ప్రగతికి తొలి మెట్టు

**పరిశుభ్రత మన జీవన విధానంలో భాగం కావాలి!**
**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు!**
**ప్రజాభూమి,జి.కొండూరు**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత,ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీ,లు కలిసి గొల్లపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ 2025 కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇకపై ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంనిర్వహించనున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేయడం అవశ్యమన్నారు.పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే ఇటీవల బుడమేరుకు వరద జన నివాసాలపై మళ్లిందన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు అందరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామన్నారు.ఎన్నో కొత్త రకాల వైరస్ లు నేటి ప్రపంచంలో మానవాళికి సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో రోగనిరోధక శక్తిని మరింత పెంపొందించుకోవడానికి తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మంచి ఆరోగ్యదాయక మైన జీవితానికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరి జీవితంలో పరిశుభ్రత భాగం కావాలని, తద్వారా మెరుగైన ఆరోగ్యంతో పది కాలాల పాటు సంతోషంగా జీవిస్తామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు. రోడ్లను ఊడ్చి చెత్తను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు,టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు గూడపాటి పద్మశేఖర్,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ పాటించాలి....

**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**
**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**



పచ్చదనం పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం తో పాటు ఉద్యోగుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విధిగా అమలు చేసి కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలనీ అధికారులకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్టేట్ గెస్ట్ ఆవరణలో గల సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి కలెక్టర్ జి. లక్ష్మీశ ముఖ్య అతిధిగా హాజరై పారిశుధ్య పనులు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం మున్సిపాల్టీలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించడం జరిగిందని ఆ రోజు పెద్ద ఎత్తున పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య వంతులను చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రతి గృహ యజమానుల్లో పచ్చదనం పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి తడి పొడి చెత్తలను విడివిడిగా డస్ట్ బినుల్లో వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సేకరించిన వ్యర్థాల సంపద సృష్టి కేంద్రాలు తరలించి వర్మీ కంపోస్ట్ ను తయారు చేసి అతితక్కువ ధరకే రైతులకు అందజేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాలు రోడ్ల వెంట వ్యర్థ పదార్థాలను వేసే అలవాట్లు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తన ఇంటి పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. అప్పుడే గ్రామాలు పట్టణాలలో పరిశుభ్రమైన నెలకుంటుందని తద్వారా అంటురోగాలు నివారించి స్వచ్ఛమైన వాతావరణం ప్రజలకు అందుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణలో పేరుకుపోయిన చెత్తను వ్యర్థాలను వారంరోజుల్లో తొలగించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. కార్యాలయపు అధికారులు సిబ్బందిని భాగస్వాములను చేసి కార్యాలయాల పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేస్తానని కార్యాలయాలు పరిశుభ్రత ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం లోపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు. సురేంద్రనాథ్, ఏపీఎస్. వివి. ప్రసాద్, ఫారెస్ట్ సెట్టిల్మెంట్ అధికారి ఎ. రవీంద్రరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ జె. సుమన్, గురుకుల పాఠశాల డీఈవో కె. రాజేశ్వరి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, భూ సేకరణ కోర్ట్ రిజిష్టర్ ఎన్. సూర్యనారాయణ, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జీవన విధానానికి అలవాటు పడాలి...

**ప్రజారోగ్యానికి పరిశుభ్రతే మూలాధారం..**
**స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి..**
**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**




ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ప్లాస్టిక్ ముప్పు నుండి జిల్లాకు విముక్తి కల్పిద్దామని, ప్రజారోగ్యానికి పరిశుభ్రతే మూలకారణం అని స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చదనం-పరిశుభ్రతలో అగ్రగామిగా నిలుపుదామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, గొల్లపూడి పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్ని పచ్చదనం పరిశుభ్రత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిపూర్ణమైన ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి నెలా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించడం జరిగిందని నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా "క్లీన్ స్టార్ట్" పేరుతో కార్యక్రమాన్ని మొదలు పెట్టి ప్రతి రోజు పరిసరాలు పరిశుభ్రతగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు మాస్ క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, ముల్లపొదలను తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మానవ జీవనానికి ప్లాస్టిక్ వలన ఎంతో ముప్పు ఏర్పాడుతుందన్నారు. ఇటీవల బుడమేరు ముప్పుకు ప్లాస్టిక్ వ్యర్థాలు కొంత మేరకు కారణమయ్యాయన్నారు. జూట్ లేదా గుడ్డతో తయారు చేసిన సంచులు వినియోగించాలని, త్రాగునీటికి రాగి లేదా స్టీల్ బాటిళ్ళను వినియోగించాలని హెూటళ్ళలో గాజు%-%స్టీలు పాత్రలనే వినియోగించినట్లయితే ప్లాస్టిక్‌ను కొంత మేరకు నివారించేందుకు అవకాశం ఉందని ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని కోరారు.జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి ప్రధాన కారణమన్నారు. భాధ్యత రహిత్యంగా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను వేయడం వలన డ్రైనేజ్ కాలువలు మూసుకుపోవడం కారణంగా దుర్గంధంతో పాటు దోమలు ఏర్పడి అంటు రోగాలు ప్రబలుతున్నాయన్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా గ్రామ, మండల స్థాయి అధికారులు తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు అవసరమైన రవాణాకు వాహనాలను దాతల సహకారంతో సమకూర్చుకోవాలన్నారు. మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు చేసి పెద్దమొత్తంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పని ప్రారంభించే ముందు మరియు పని సమయంలోను చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు ప్రాంగణాలలో నిర్వహించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో క్రమశిక్షణ పాటించకపోతే భవిషత్‌లో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్నారు. కాలుష్య రహిత వస్తువులను వినియోగించాలని నిర్ధేశించిన ప్రాంతాలలో వ్యర్థాలను పారవేయాలన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను ఇతర పనులకు వినియోగించి పంచాయతీలను నిర్వీరోగ్యం చేయడం జరిగిందని ప్రస్తుతం పంచాయతీ నిధులు కేవలం గ్రామ అవసరాలకు మాత్రమే వినియోగించాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రతలో అధిక ప్రాధాన్యతనిచ్చేలా అధికారులు చేస్తున్న కృషికి ప్రజా ప్రతినిధుల సహకారం ఎప్పుడు ఉంటుందని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు.అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ.... ఈ రోజు నుండి నా తోటి వారికి కూడ స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను . అంటూ జిల్లా కలెక్టర్ ప్రజలతో ప్రతిజ్ఞా చేయించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారి జి.ఎన్ఎల్ రాఘవన్ , డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, తహశీల్ధార్ బి.సుగుణ కుమారి,యంపిడివో బి. విగ్గిన్స్, పంచాయతీ సెక్రటరీ యం. స్వరూప రాణి, పంచాయతీ ప్రత్యేక అధికారి యం ప్రసాద్, స్థానిక నాయకులు, బొమ్మసామి సుబ్బరావు, జంపాల సీతారామయ్య, పద్మ శేఖర్, అక్కల గాంధీ, ధర్మారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి...

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**
**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ**

పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు ఉత్పాదకతను పెంచి వ్యాధులను నియంత్రించడానికి పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుసంవర్ధన సేవలను అందుబాటులో తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు.జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 31వ తేది వరకు జిల్లాలో నిర్వహించనున్న పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన వాల్ పోస్టర్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ నగరంలోని ఆయన విడిది కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువుల పోషణకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు పశు ఉత్పత్తిని పెంచేందుకు వ్యాధులు నివారించడానికి పశుపోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 9 ఏరియా పశు ఆసుపత్రులు, 43 డిస్పెన్సరీలు, 41 గ్రామీణ పశు వైద్య కేంద్రాలు, 127 ఆర్ఎస్ కెలు ద్వారా పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. పశు పోషకులకు పశు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ నెల 20 నుండి 31వ తేది వరకు ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక పశు వైద్యులు, ఒక పారా పశు వైద్యులు, పశుసంవర్ధక సిబ్బందితో టీంలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలానికి రెండు టీంల చొప్పున 36 టీంలు ప్రతి గ్రామంలోను వైద్య శిబిరాన్ని నిర్వహించి గొర్రెలు, మేకలు, లేగ దూడలకు నట్టల మందు ఉచితంగా అందిస్తారన్నారు. పశువుల గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన శాస్త్ర చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. పశు పోషకులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్థిక సహాయాలు గురించి వివరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎం. హనుమంతరావు, సహాయ సంచాలకులు డా. ఎం. వెంకటేశ్వరావు, పశు వైద్యులు డా. బి. మనోజ్ లు పాల్గొన్నారు.


# గార్భేజ్ వనరబుల్ పాయింట్స్ (జివిపి)లను తక్షణమే తొలగించండి..

**గార్భేజ్ వనరబుల్ పాయింట్స్ వద్ద సిసి కెమెరాల నిఘ ఉంచండి..**
**అనుమతి లేని ప్రాంతాలలో వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు.**
**జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.**

అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాలు రోడ్ల వెంట వ్యర్థా పద్ధార్థాలను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న గార్భేజ్ వనరబుల్ పాయింట్స్‌ను తక్షణమే తొలగించాలని ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాలతో పాటు సిబ్బందిని నిఘా ఉంచి వ్యర్థాలను పడవేసే వారిని గుర్తించి జరిమానాలను విధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సమీపంలోని గొల్లపూడి -జక్కపూడి రోడ్డులో అనాధికార గార్భేజ్ వనరబుల్ పాయింట్స్‌లను పరిశీలించి తక్షణమే వారిని తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి ఆధిక ప్రాధ్యానతనిచ్చి జిల్లాను కాలుష్య రహితంగా తీర్చిదీదేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల రోడ్లు వెంట అనాధికరంగా వ్యర్థా పద్ధార్థాలను విడిచి వేయడం వలన వీపరితమైన దుర్గందంతో పాటు అంటు రోగాలు ఏర్పాడుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీ మున్సిపల్ అధికారులు గార్భేజ్ వనరబుల్ పాయింట్స్ (జివిపి)పై ప్రత్యేక దృష్టి పెట్టి వారం రోజులలోపు వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొలగించిన ప్రదేశాల వద్ద సిసికెమెరాలు పంచాయతీ సిబ్బందితో నిఘా ఉంచి ఎవరైతే అనాధికరంగా వ్యర్థాలను విడిచిపెడుతున్నారో అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్ధేశించిన ప్రాంతాలలో మాత్రమే వ్యర్థాపద్ధార్థాలను విడిచిపెట్టాలని హెూటల్ యాజమానులకు వ్యాపారస్తులకు తక్షణమే నోటీసులను అందజేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్ల వెంట వ్యర్థాపద్ధార్థాల గార్భేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని తొలిగింపుకు గ్రామ పంచాయతీ మున్సిపల్ మండల అభివృద్ధి అధికారులు తహాశీల్ధార్లు చర్యలు తీసుకోవాలన్నారు. తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్తనుండి సంపద తయారి కేంద్రాలకు తరలించాలన్నారు.జిల్లాలో ప్రస్తుతంసంపద తయారి కేంద్రాల నుండి 50 నుండి 80 టన్నుల వర్మీ కంపోస్ట తయారీ అవుతుందన్నారు. వర్మీ కంపోస్టులు మంచి డిమాండ్ ఉందన్నారు. వర్మీ కంపోస్టు కేంద్రాలకు వ్యర్థ పద్ధార్థాలను తొలగించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, ముల్లపొదల వంటివి తొలగింపు, పరిశాలను శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు, మొదల్కెన వాటిలో మూసుకుపోయిన కాలువలను డ్రెయిన్‌లలో పూడిక తీయడం కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను శానిటైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# ఈమని ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

**ఎమ్మెల్యే వసంత ముఖచిత్రంతో నూతన సంవత్సర తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ!**
**ఆత్కూరు లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణ!**
**ప్రజాభూమి,జి.కొండూరు**



ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి కొండూరు మండల పరిధిలోని ఆత్కూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు....మైలవరం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈమని మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఆత్కూరు గ్రామంలో 'స్వర్గీయ నందమూరి తారక రామారావు' 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నే ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగానే తెలుగుదేశం పార్టీ నాయకులు...మైలవరం నియోజవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు ఈమని మురళీకృష్ణ మాట్లాడుతూ,ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదని,ప్రభంజనం అన్నారు.తెలుగువాడి విశ్వరూపం ఎన్టీఆర్ అని కొనియాడారు. సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని ఈమని మురళి కృష్ణ అన్నారు. అనంతరం మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ముఖ చిత్రంతో తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సర-సంక్రాంతి శుభాకాంక్షలతో క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ ఈమని మురళీకృష్ణ గ్రామస్తులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలకు అరికట్టాలి :మాజీ ప్రభుత్వ సలహాదారులు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల



ఆంధ్రప్రదేశ్ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారుడు అమెరికా లోని చార్లెట్ నుండి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ముఖ్యంగా యువకులు మోటార్ సైకిల్ యాక్సిడెంట్లో ఎక్కువమంది చనిపోవడం జరుగుతున్నదని. హెల్మెట్ ధరించకపోవడం. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవ్ చేయడం మద్యం సేవించడం. ముగ్గురు నలుగురు మోటర్ బైక్లు ఎక్కి స్పీడ్ గా పోవడం రూల్స్ పాటించకపోవడం వల్ల చాలామంది ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని. చిన్నప్పటినుండి తల్లిదండ్రులు వారి పిల్లలను ఎంతో జాగ్రత్తగా పెంచి పెద్ద చేసి ప్రయోజకుడైతాడని కుటుంబాన్ని పోషిస్తాడని ఎంతో ఎదురు చూస్తూ ఉంటారు కానీ యువకులు బైక్ రైడింగ్ పోటీలు నడపడంతో వారు ప్రాణాలు పోగొట్టుకోవడం వల్ల వారి కుటుంబాలకు తీరనిలోటని. ఈ మధ్యకాలంలో మోటర్ బైకులు ఒక దానికి ఒకటి ఢీ కొట్టుకొని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని. హెల్మెంట్ లేకుండా పోవడం మైనర్లు మోటార్ సైకిల్ నడపడం డ్రైవర్ లైసెన్స్ లేకుండా విద్యార్థులు నడపడం వల్ల వారి తల్లిదండ్రులకు గర్భశోకం ఏర్పడుతున్నదని ఆయన అన్నారు అలాగే . కారు. జీపులో.ప్రయాణం చేసేవారు. బెల్టు పెట్టుకోకపోవడం ఓవర్ స్పీడ్ పోవడం అజాగ్రత్తగా నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అలాగే భారీ వాహనాలు లారీలు టిప్పర్లు బస్సులు నడిపే డ్రైవర్లుమద్యం సేవించి నడుపుచున్నందువల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని. పోలీసులు హెల్మెట్ ధరించని వారిని లైసెన్స్ లేని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని అన్నారు. అదే అమెరికాలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్నందువల్ల ఇక్కడ యాక్సిడెంట్లు చాలా తక్కువగా జరుగుతాయని మన ఆంధ్రప్రదేశ్లో ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల కూడా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని గతంలో తల్లిదండ్రులకు ఐదు మంది ఆరు మంది పిల్లలు ఉండే వారిని ఇప్పుడు ఒకరు లేక ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండటం జరుగుతున్నదని అందువల్ల ఆ కుటుంబం పూర్తిగా నష్టపోవడం జరుగుతున్నదని దీన్ని గమనించి తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సంక్రాంతి పండుగ రోజు పోరుమామిళ్ల దగ్గర రమేష్ అనే అబ్బాయి పెళ్లి అయ్యి.ఆరు నెలలే అయినది అతని మోటార్ బైక్ నడుపుతూ.గుర్తు తెలియని వాహనం.ఢీకొట్టడం స్పాట్లోనే చనిపోవడం జరిగిందని అతనికి హెల్మెట్ ఉంటే బ్రతికి ఉండేవాడని అలాగే బద్వేల్ దగ్గర ముగ్గురు యువకులు మోటర్ సైకిల్ లో పండుగ రోజు పోతూ ఇద్దరు యువకులు అక్కడికక్కడే చనిపోవడం ఒకరు ఆసుపత్రి పాలు కావడం జరిగిందని మీరు కూడా హెల్మెట్ ధరించలేదని ప్రతిరోజు న్యూస్ పేపర్ లో.జిల్లాలో మోటర్ బైక్ యాక్సిడెంట్లు గురించి రావడం జరుగుచున్నదని. ఎక్కువ శాతం హెల్మెట్ లేకపోవడం వల్లే మరణాల సంఖ్య ఎక్కువగా జరుగుతున్నాయని. కావున ప్రతి జిల్లా ఎస్పీ కఠిత చర్యలు తీసుకొని ప్రమాదాల నివారించేదానికి కృషి చేయాలని ఆయన పోలీసు శాఖను. కోరడం జరిగింది.

## కడప జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలని సిపిఎం డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల



పోరుమామిళ్ల సిపిఎం పార్టీ ఆఫీసు ఆవరణలో కడప జిల్లా సమగ్ర అభివృద్ధి జరగాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పోరుమామిళ్ల మండల కార్యదర్శి యన్ భైరవప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కడప జిల్లా పెద్ద ఎత్తున నష్టపోయిందనిన్నారు కడప జిల్లాను గత ప్రభుత్వాలు ఏమి పట్టించుకోకుండా కడప జిల్లాలోని వనరులంతను కూడా దోచుకోవడం జరిగిందని వారు అన్నారు ఇప్పటికైనా కూటం ప్రభుత్వము కడప జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలని అదేవిధంగా సమగ్ర అభివృద్ధిలో భాగంగా కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ వెంటనే ఏర్పాటు చేయాలని కడప జిల్లాలోని చెరువులో వాగులు కుంటలను అన్నిటిని కూడ పూడికలు కాలువలను పెద్దకాలంలో పిల్ల కాలువను పూడిక తీసి రైతులకు ప్రజలకు సాగునీరు త్రాగునీరు కోసం అభివృద్ధి చేయాలని జిల్లాలో యువతకు ఉద్యోగ కల్పన కల్పించాలని ప్రతి మండలానికి సాగు త్రాగునూరు కల్పించాలని వారి డిమాండ్ చేశారు. జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం వస్తున్నారని వారికి ఉపాధి కల్పన కడపలో ఆయా మండలాలలోని పరిసితులను బట్టి ఆ ప్రాంతంలో వనరులను బట్టి ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని వారు అన్నారు. పోరుమామిళ్ల ప్రాంతంలో పాలకేంద్రం పేపర్ మిల్లు చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం యువతకు ఉద్యోగ కల్పన వస్తుందని వారు అన్నారు. పోరుమామిళ్ల చెరువు బద్వేల్ చెరువు అనుసంధానం చేసి పెద్ద డ్యాం కడితే రైతాంగానికి లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి అవకాశం ఉంటుందని వారన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం జిల్లా సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు చేయాలని వారు అన్నారు లేని పక్షం అయితే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులకు కార్మికులను నిరుద్యోగులను ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు చేస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గుండాల శ్రీనివాసులు, బీవీలు, పార్టీ సభ్యులు మల్లేష్ పాల్గొన్నారు.

## తెలుగు జాతి వైభవాన్ని చాటి చెప్పిన మహనీయుడు

## నందమూరి తారక రామారావు

ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన టిడిపి నాయకులు

ప్రజా భూమి ఒంటిమిట్ట



తెలుగుదేశం పార్టీ వ్యవస్థపకులు,ఆంధ్రుల ఆరాధ్య దైవం,తెలుగు జాతి వైభవాన్ని దశ దిశలా చాటిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు,స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎవి వి రమణ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం వెనుక గల ప్రాంగణంలో తెలుగుదేశం జెండా వద్ద అన్నగారి చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావులోని కళాత్మక దృక్పథం నైపుణ్యం కష్టపడి పనిచేసే తత్వంలో ఏ మాత్రం మార్పు రాలేదన్నారు. నిత్యం ప్రజల గురించి ఆలోచిస్తూ ఇంతకంటే గొప్పగా ఎలా చేయాలనే అన్వేషిస్తూ ప్రతి అడుగులో అడుగులు వేసుకుంటూ ఎన్టీఆర్ జీవితం నుంచి యువత తెలుసుకోవాల్సింది నేర్చుకోవాల్సింది ఎంతో ఉందన్నారు. ఎన్టీఆర్ ఒకటి రెండు రంగాలకు పరిమితమైన వ్యక్తి కాదు. విజయం సాధించి నిలబడడమే కాదు. అడుగుపెట్టిన ప్రతి రంగంలోనూ నూతన మార్గాన్ని నిర్మించి ముందు తరాలను అదే బాటలో నడిపించే ప్రయత్నం చేశారు. ఆ బాటలో నేటికీ ఆయా రంగాలకు దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నాయన్నారు. ప్రజలే దేవుళ్లు- సమాజమే దేవాలయం అనే నినాదంతో నిర్వచనం ఇచ్చిన తరతరాలకు స్ఫూర్తి మంత్రంగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కే కాదు, దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ కిలో రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తుల సమాన హక్కులు కల్పిస్తూ, రైతుల సంక్షేమం వృద్ధాప్య పింఛన్ ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో లేదారని బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం 40 ఏళ్ల క్రితమే ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి సంక్షేమం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నిలిచారని తెలియజేశారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పేదవాడికి కూడు,గుడ్డ,నీడ, ఏర్పాటు చేసే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకు వచ్చారని గుర్తు చేశారు. యువత ఆయన ఆశయ సాధనలో నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో వీరాంజనేయులు, సిద్దయ్య, శ్రీనివాసులు, అలారు వెంకటసుబ్బయ్య, పత్తి సుబ్బరాయుడు,రోశయ్య, రామ సుబ్బారెడ్డి,ఐవారయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలన చిత్ర రంగంలో ధృవతార ఎన్టీఆర్

ప్రజాభూమి, వేంపల్లె



తెలుగు చలన చిత్ర వినీలాకాశంలో, రాజకీయ రంగం లో నందమూరి తారక రామారావు ఒక ధృవతారని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి నేతలతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణ జన్ముడు, యుగ పురుషుడని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల వారికి కూడు, గూడు, గుడ్డ అందించిన అసలైన ప్రజాస్వామ్య ప్రవక్త ఎన్టీఆర్ అని శ్లాఘించారు. సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే దేవుడు, ఆ దేవునికి నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన నూతన సిద్ధాంత కర్త అన్నారు. తెలుగు భాష పునరుజ్జీవనానికి కృషిచేసిన అసలైన తెలుగు బిడ్డ అన్నారు. తెలుగు గంగ, గాలేరు – నగరి, హంద్రీ, స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి రెడ్డి, రామ గంగిరెడ్డి వెంకటస్వామి, పిపి చంద్రాయుడు, పసుపులేటి వీరభద్ర, షేక్ మహమ్మద్, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, పూల బక్షు, బాబు, షరీఫ్, యుగంధర్, ఫయాజ్, డీలర్ ఈశ్వరయ్య, కరీముల్లా, పీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన

– పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు ర్యాలీ

ప్రజాభూమి, వేంపల్లె



దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు. శనివారం వేంపల్లె పంచాయతీ పరిధిలోని ప్రజలు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. అలాగే పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, సచివాలయ కార్యదర్శులు కొండయ్య, వరప్రసాద్ రెడ్డి, వెంకటప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడు

– ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడు అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. శనివారం తులసిరెడ్డి దంపతులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర మినీలాకశం, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ ఒక ధృవతార అన్నారు. బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ అందించినప్పుడే అసలైన ప్రజాస్వామ్యం, సమాజమే దేవాలయం, సామాన్య మానవుడే దేవుడు, ఆ దేవునికీ నైవేద్యం సమర్పించడమే నా సిద్ధాంతం అని చెప్పిన సిద్ధాంత కర్త అని తులసిరెడ్డి తెలిపారు. తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా సాగునీటి ప్రాజెక్టులు ఎన్టీఆర్ మానస పుత్రికలని, ఆయన జీవితం ఆదర్శం, మార్గదర్శకమన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు శిక్షణ

ప్రజాభూమి, వేంపల్లె



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలనకు ఆరోగ్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా తెలిపారు. శనివారం తాళ్లపల్లి పిహెచ్సి వైద్యాధికారి ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి వచ్చే నెల ఫిబ్రవరి 2 వరకు కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే కార్యక్రమానికి పలు దిశానిర్దేశాలు చేశారు. స్పర్శ లేని మచ్చలు, పొడలు గుర్తించి ఉచిత చికిత్స అందజేయనున్నారు. ప్రజలు కూడా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు ఫకృద్దీన్, వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కారణ జన్ముడు – యుగ పురుషుడు

– రాష్ట్ర గిరిజన కో – ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవి కుమార్

ప్రజాభూమి, వేంపల్లె



నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్లు వేంపల్లె కు చెందిన రాష్ట్ర గిరిజన కో – ఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణ జన్ముడు, యుగ పురుషుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచారని అన్నారు. అనంతరం ఆయన యన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ మెమోరియల్ లో పాల్గొని రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ మెమోరియల్ సెంటర్ సర్టిఫికెట్ ను హోమ్ మినిస్టర్ అనిత చేతుల మీదుగా అందుకున్నట్లు మేదర రవికుమార్ తెలిపారు.

## కోదండ రాముని సన్నిధిలో ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య

ప్రజాభూమి ఒంటిమిట్ట



ఆంధ్రుల అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట రామాలయాన్ని ఎమ్మెల్సీ సి రామచంద్రయ్య కుటుంబ సమేతంగా శనివారం నాడు కోదండ రామస్వామిని దర్శించుకున్నారు ముందు రోజు స్థానిక హరిత హోటల్ లో బస చేశారు అనంతరం శనివారం వేకువ జామున రామాలయాన్ని దర్శించుకున్నారు ఈయన వెంట టిడిపి నాయకులు కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, కట్ట సుబ్బరాయుడు,రోశయ్య పాల్గొన్నారు.

## టేకురు పేటలో స్వచ్ఛ కార్యక్రమాలు

ప్రజాభూమి పోరుమామిళ్ల

పోరుమామిళ్ల మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా టేకురుపేట పంచాయతీలోని జడ్పి ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న చెత్తకుప్పలను జెసిబి డోజర్లతో తొలగించారు. సర్పంచ్ కల్లూరు రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో చెత్త కుప్పలను తొలగించడంతో పాటు వీధులను శుభ్రం చేశారు. మండలంలోని 17 పంచాయతీల్లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమములో భాగముగా శానిటేషన్ కార్యక్రమాలను చేపట్టారు. మండల అధికారులు వీటిని పర్యవేక్షించారు. ప్రతి మూడో శనివారం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాలను చేపడతామని ఎంపీడీవో రమణారెడ్డి చెప్పారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు29వ వర్ధంతి వేడుకలు

ప్రజాభూమి, పులివెందుల



కారణజన్ముడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం కీర్తిశేషులు నందమూరి తారకరామారావు 29వవర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమా దేవి వారి స్వగృహం లో టిడిపి నాయకులు కార్యకర్తలతో కలసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు నేలపై ఆత్మగౌరవ నినాదం మార్మోగించిన తెలుగు పౌరు షం ఎన్టీఆర్ అన్నారు. ప్రపంచంలో ఏ మూలాన ఉన్న తెలుగువారికైనా అన్నా అనే పదం వినబ డితే చాలు స్వర్గీయ నందమూరి తారక రామారా వు గుర్తొస్తారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు కిలో రెండు రూపాయలు బియ్యం పెట్టి పేదల గుండెల్లో నిలిచిపోయారన్నారు.పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.అట్టడుగు వర్గాల వారికి పక్కా ఇల్లు కట్టించిన ప్రజానాయకు డు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అన్నారు.పేదవాడికి కూడు, గూడు, గుడ్డ, నినాదం తో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనికుడు నందమూరి తారక రామారావు అన్నారు.తెలుగు సినీ రంగంలో అగ్రశ్రేణి నటుడు గా దర్శకునిగా నిర్మాతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న ఎన్టీఆర్ రాజకీయా ల్లో నూ రాజీలేని తనదైన ముద్రవేశారన్నారు. భౌతికంగా మనకు దూరమైన తెలుగుజాతి గుండెల్లో చిరంజీవిగా నిలిచిపోయారన్నారు.ఆంధ్రప్రదేశ్లో మొదటి కాంగ్రెస్ ఇతర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆ కాలంలో ఎన్టీఆర్ తీసుకున్న పాలన నిర్ణయాలు చెక్కుచెద రని చరిత్ర లో నిలిచిపోయాయి అన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినాదంతో ఆనాటి రాజకీయ పార్టీల పాలన వైఖరికి భిన్నమైన నిర్వచనాన్ని ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.ఎన్టీఆర్ పాలన కాలం నుంచి మొదలైన సంక్షేమ పాలన విధానమే రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న దేశంలోని అనేక రాష్ట్రాలు అనసరణీయ అంశంగా మారిపోయింది అన్నారు.అటు ప్రజా సంక్షేమాన్ని కొత్త పుంతలు తొక్కిస్తూనే అభివృద్ధికి ఎన్టీఆర్ వేసిన బాటలు ఇప్పటికీ పునాదుల్లా నిలిచే ఉన్నాయన్నారు.పట్టుదలకు క్రమశిక్షణకు మారుపేరైన మహనీయుదాయన. తెలుగుజాతి తెలుగు భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.తెలుగు గంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్ దే అన్నారు.మహిళలకు ఆస్తి హక్కు , వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్లు ఆయన పాలనలో ఒక సెన్సేషన్ నిలిచిపోయిందన్నారు.ఎన్టీఆర్ మొట్ట మొదటి సారిగా అన్ని కులాల వారికి ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ లో ఉన్నత పదవులు కల్పించారన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగా ఈనాటికి బడుగు ,బలహీన వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నార న్నారు.

## అమిత్ షా కు ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదు

పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ ధ్రువకుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని పులివెందుల నియోజక వర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సంద ర్భంగా శనివారం విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ అమిత్ షా పర్యటనను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీతీవ్రంగావ్యతిరేకిస్తుంది అన్నారు. అమిత్ షా ఆంధ్రలో అరుగుపెడుతున్న సందర్భంగా అంబేద్క ర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని పార్టీ నాయకత్వానికి పిలుపునిచ్చిం దన్నారు.దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహి రంగ క్షమాపణలు చెప్పాలని ఆయన అన్నారు. తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నా రు.రాజ్యాంగ నిర్మాతను అవమానించడం అంటే దేశ ద్రోహంతో సమానమన్నారు.నిండు సభలో అంబేద్కర్ ను హేళన చేస్తూ మాట్లాడిన అమిత్ షా దేశ ద్రోహి అన్నారు.

## గోవులను గోశాలకు తరలించండి

మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలో రోడ్లపై తిరుగుతున్న గోవులను గోశాలకు తరలించాలని మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో రోడ్లపై ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తూ అడ్డంగా పండుకున్న గోవులను ఆయన పక్కకు తోలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ఉల్లిమెళ్ళ గ్రామ సమీపంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం సమీపంలో గోశాలను ఏర్పాటు చేశారని ఇంతవరకు అది ప్రారంభానికే నోచుకోలేదన్నారు. రోడ్డులో ఎక్కడపడితే అక్కడ గోవులు ద్విచక్ర వాహనాలకు, వాహనాలకు అడ్డు వస్తున్నాయని ఆయన అన్నారు. కొన్ని గోవులు కుమ్ములాడుతూ మనుషుల మీద పడుతున్నాయి అన్నారు. గోవుల రోడ్డులో పడుకున్నప్పుడు వాహనాలు వాటి కాళ్ల పైన ఎక్కి వెళ్లడంతో చాలా గోవుల కాళ్లు దెబ్బతిన్నాయన్నారు. మున్సిపల్ అధికారులు, రాజకీయ నాయకులు వెంటనే స్పందించి గోవులను గోశాలకు తోలే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## యోగివేమారెడ్డి జయంతి సందర్భంగా బ్లాంకెట్లు పంపిణీ

ప్రజాభూమి పులివెందుల టౌన్

ప్రజాకవిగా,నీతిబోధకునిగా, వేమన శతక పద్యకర్తగా, దేశమంతా గర్వించదగ్గ కడప జిల్లా రెడ్డి ముద్దుబిడ్డగా, ఘనకీర్తి వహించిన మన రెడ్డి ప్రముఖుడు యోగివేమారెడ్డి జయంతి సందర్భంగా, ఆదివారం ఉదయం 10 గంటలకు పులివెందుల పట్టణం లోని పుల్లారెడ్డి ఆసుపత్రి సమీపంలో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో వేమన చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి, అనంతరం రెడ్డి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్డి ప్రముఖులచే, నిరుపేద వికలాంగులకు చలికాలంలో ఉపయోగపడే బ్లాంకెట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు రెడ్డి వెల్ఫేర్ సొసైటీ వారు తెలియజేశారు.

## ఘనంగా శ్రీత్యాగరాజస్వామి గ్రామోత్సవం

ప్రజాభూమి పులివెందుల టౌన్



సంగీత విద్వాంసుడు శ్రీత్యాగరాజస్వామి ఆరాధన సందర్భంగా పులివెందుల పట్టణంలో గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. శనివారం నాయీ బ్రాహ్మణులు ప్రత్యేక పల్లకిని ఏర్పాటు చేసి అందులో త్యాగరాజస్వామి చిత్ర పటాన్ని ఉంచి మంగళ వాయిద్యాలతో వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవం స్థానిక తూర్పు ఆంజనేయస్వామి ఆలయం వరకు సాగింది. ఆనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ ప్రతి ఏడాది శ్రీత్యాగరాజస్వామి ఆరాధన ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు.

## గండిక్షేత్రం లొ స్వర్ణ ఆంధ – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

ప్రజాభూమి, చక్రాయపేట



చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ఆదేశానుసారం శనివారం "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమమును దేవస్థానం సిబ్బంది నిర్వహించినట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య, గండి ఆలయ ప్రదాన అర్చకులు కేసరిస్వామి లు తెలిపారు. అందులో భాగంగా ఆలయ పరిసరాలు పాపాగ్ని నది తీరమున ఉన్నటువంటి మురికి బట్టలు, ఇతర వ్యర్థ పదార్థములను శుభ్రం చేసి ముళ్ళకంప చెట్లను నరికి వాటిని కాల్చి వేయడం జరిగినది అన్నారు. "స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర "ప్రతిజ్ఞ కార్యక్రమము లో ఆలయ పంచముఖ ఆంజనేయ స్వామి ఆర్చి వద్ద ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దీనజన బాంధవుడు ఎన్టీఆర్

**ఘనంగా నివాళులర్పించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి**

**రక్తదానం చేసిన 50 మంది నాయకులు,కార్యకర్తలు**

**ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు**

పేద వర్గాలను అన్నివిధాలా ఆదుకున్న మహనీయులు ఎన్టీ రామారావు ఒక్కరేనని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి కొనియాడారు.ఆయన చూపిన సేవా మార్గంలో నడుస్తూ తెలుగుదేశం పార్టీ ఎన్నో ట్రస్టుల ద్వారా ఎంతోమందికి చేయూతనందిస్తోందని చెప్పారు.ఏలూరు అమీనాపేటలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి,దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత ఆయన విగ్రహానికి ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించారు. అనతరం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించగా దాదాపు 50 మంది నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల పాటు వెండి తెర రారాజుగా వెలుగొందిన స్వర్గీయ ఎన్టీఆర్ 1982లో అప్పటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా టీడీపీని స్థాపించి, తొమ్మిది నెలల వ్యవధిలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించి, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. ఆ సమయంలో చింతలపూడి రోడ్డులో జరిగిన ఎన్టీఆర్ సభకు తాను హాజరయ్యానని, అదే పార్టీలో ఇప్పుడు శాసనసభ్యుడిగా ఉండటం గర్వంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. 1983లో ఎన్టీఆర్ అద్భుత విజయంతో చరిత్ర సృష్టిస్తే... 2024 లో చంద్రబాబు ఆధ్వర్యంలో ఆ చరిత్రను తిరగరాసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం క్యాన్సర్ ఇన్ స్టిట్యూట్, భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ట్రస్టుతో ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి గడచిన ఆరు నెలలుగా అంకితభావంతో కృషిచేస్తున్నానని చెప్పారు. ఈ ఆరు నెల్లలో సామాన్యుని పరిస్థితి ఏంటో అందరం గుర్తించారని, రానున్న రోజుల్లో మరింత సంక్షేమాన్ని వారు అందుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వచ్చే మూడు నెల్లలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తవుతుందని, 2025 సంవత్సరం కార్యకర్తలకే సొంతమన్న విషయం త్వరలో పార్టీ అధినేత తన చేతల ద్వారా చేసిచూపిస్తారని బడేటి చంటి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉప్పాల జగదీష్ బాబు, కోఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం,మాజీ ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,పార్టీ నాయకులు ఎంబిఎస్ శర్మ, పూజారి నిరంజన్, మారం అను,దాకారపు రాజేశ్వరరావు,వందనాల శ్రీను,ఆర్నేపల్లి తిరుపతి, బెజ్జం రాజేష్ పుత్ర, చిన్ని అర్జున్, కడియాల విజయలక్ష్మీ, తవ్వా అరుణకుమారి, బెజ్జం అచ్చాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వేలేరుపాడు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ప్రజాభూమి, వేలేరుపాడు**




మండల కేంద్రం అయిన వెలేరుపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని, శనివారం పార్టీ కార్యాలయంలో నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్,మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు మాట్లాడుతూ ఎన్టీఆర్ చలనచిత్ర రంగంలో తనదైన రీతిలో పాత్రలు చేసి ప్రేక్షకుల మదిలో దేవుడు గా నిలిచి విశ్వవిఖ్యాత నట సార్వభౌమ గా నిలవటం జరిగింది. అలాగే రాజకీయ రంగ ప్రవేశం చేసి రాష్ట్రమంతా తిరిగి అప్పుడు ఉన్న పరిస్థితుల్లో తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం, రాష్ట్రంలో ఉన్న పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలని లక్ష్యంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలను స్వీకరించి ప్రజలకు జన రంజకమైన పాలన అందించి ఎవత్తు దేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసేలా చేసిన మహనీయుడని, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు వివిధ రకాలైన సంక్షేమ పథకాలు ప్రారంభించి వారి జీవన ప్రమాణాలు మార్చటమే కాకుండా ఆర్థిక ఎదుగుదలకు దోహదపడిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కురిమెల్ల సుధాకర్, బీసీ నాయకులు కొమ్మన వేంకటేశ్వరరావు,ఐటీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు శావిలి సుభాష్ చంద్రబోస్, అమరవరపు వెంకన్న, పసుపులేటి లక్ష్మయ్య,తెలుగుయువత మండల అధ్యక్షుడు కోటిపల్లి ముత్యాలరావు,చాపర్ల శ్రీను, కరుటూరి రాధాక్రిష్ణ,సరిహద్దు వీర్రాజు,కురిమెల్ల కృష్ణ, ఆకుల దొరబాబు,పద్దం రమేష్, కుంజ విజయ్, కుక్కునూరు రాంబాబు, సత్యనారాయణ,కొఠారి సత్యనారాయణ, మద్దినశెట్టి వెంకన్న బాబు,అర్జరాజు, ఎస్.కె భాష, శ్రీను, నాయుడు తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐటీడీఏలను బలోపేతం చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**చైర్మన్ శ్రీనివాస్**

**ప్రజాభూమిప్రతినిధి, పోలవరం**



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీడీఏలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ట్రైకర్ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. నంద్యాల జిల్లా శ్రీశైలం ఐటీడీఏ నందు రివ్యూ మీటింగ్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు వారు మాట్లాడుతూ గిరిజనులు ఏ రకంగా అభివృద్ధి చెందాలి వారికి ఏ విధంగా జీవనం ఉపాధి మౌలిక సదుపాయలు సమకూర్చాలని ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం రివ్యూ మీటింగ్ లో పాల్గొని వారికి ఏ విధంగా సహాయం చేయాలని ఐటీడీఏ రివ్యూ మీటింగ్ ద్వారా తెలుసుకుంటున్నామని అధికారులకు వివరించడం జరిగింది. ముందుగా సాయంత్రం 3:00 గంటలకు ఐటీడీఏ పీవో కె.వి శివ ప్రసాద్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కి వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి సాల్వతో సత్కరించడం జరిగింది.వారి వెంట ట్రైకర్స్ డైరెక్టర్స్ లావణ్య , చెవురు. అనురాధ గార్లు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి



**ప్రజాభూమి, జీలుగుమిల్లి**

రాష్ట్ర రాజకీయాలలో వంటి చేతితో తిప్పిన ఘనత అన్న ఎన్టీఆర్ కి దక్కుతుందని టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం అన్నారు. స్వర్ణ వారి గూడెంలో అన్న ఎన్టీఆర్కు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా 29వ వర్ధంతి పురస్కరించు కొని పి అంకంపాలెం లో టిడిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు ఎన్టీ రామారావు ని ఒక్కసారి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుని కొనియాడారు. ఆయనకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈరోజు 29వ వర్ధంతి సందర్భంగా కోటి సభ్యత్వాలు నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాలు శ్రీనివాస్ సర్పంచ్ బుద్ధ జగ్గారావు,వై సర్పంచి నాగరాజు, చీమకుర్తి కృష్ణారావు, అన్నవరపు దుర్గారావు, పేరు పోయిన దుర్గారావు, తోట పుల్లారావు, సీతారాములు, యేసు రత్నం,అంజిబాబు, తోట బాలు, వెంకటేశ్వరావు, కొత్తపల్లి మోహన్ రావు,ఈడ ఎంకన్న బాబు మరియు టిడిపి అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రాష్ట్ర రాజకీయాలలో అనేక మార్పులు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది

**శాసనసభ్యులు రోషన్ కుమార్**

**ప్రజాభూమి, కామవరపుకోట**



రాష్ట్ర రాజకీయాలలో అనేక సంస్కరణ తీసుకొచ్చినటువంటి ఘనత అన్న ఎన్టీఆర్ కి దక్కుతుందని చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ 39వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కామవరపుకోట రహదారి బంగ్లా వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోటిడిపి రాజకీయ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

**సర్పంచి వనమా రాంబాబు**

**ప్రజాభూమి, జీలుగుమిల్లి**



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని తాటి ఆకుల గూడెం సర్పంచ్ వనమా రాంబాబు కోరారు.ప్రతి మూడవ శనివారం "స్వచ్ఛతా దినోత్సవం" గా ప్రకటించి, ప్రకటించారని ఆయన చెప్పారు. స్వచ్ఛతా కార్యక్రమాలు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. 1)పారిశుధ్యం పై ప్రతిజ్ఞ 2) మానవ హారం 3) ఆఫీసుల వద్ద లేదా స్కూళ్ళ వద్ద జంగిల్ క్లియరెన్స్ 4) జంగిల్ క్లియర్ చేసిన ప్రదేశములో మొక్కలు నాటుట కార్యక్రమము చేపట్టినట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బందిపాల్గొన్నారు.

## కుక్కునూరు లో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుక

**ప్రజాభూమి కుకునూరు**



మండల కేంద్రమైన కుకునూరులో స్థానిక రామాలయం సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ దిమ్మ దగ్గర ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగువాడు బయటకు వచ్చి నేను తెలుగు వాడిని అని ధైర్యంగా చెప్పుకునేలా చేసిన వీరుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని కొనియాడారు 29వ రామారావు వర్ధంతి సందర్భంగా తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు ములిశెట్టి నాగు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ తో వెళ్లి రామాలయం సెంటర్ నందు రామారావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగు అనే మాటకి నిర్వచనం అన్న మన అన్న నందమూరి తారకరామారావు అని పార్టీ పెట్టిన తొమ్మిది నెలలు 18 రోజుల్లోనే ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు ప్రజానాయకుడిగా అందరి తెలుగు వారి ప్రశంసలు అందుకున్నారని కొనియాడారు ఈరోజు మనం ఇంత గొప్పగా ఎన్.టి.రామారావు వర్ధంతి కి కలుసుకోవడం ఆరోజు మనం చేసుకున్న భాగ్యం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మొలిశెట్టి యుగంధర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పిచుకరాజు ఏలూరు పార్లమెంట్ సభ్యులు అప్పలరాజు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మధుర వెంకటరమణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రమణ రాజు రమణయ్య నరేంద్ర రాజు శ్రీను ఈ కార్యక్రమంలో కుటమి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నివాళులు అర్పించారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో పారిశుద్ధ్యం

**ప్రజాభూమి ముద్దనూరు**



స్థానిక మేజర్ పంచాయతీలో పంచాయతీ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ లో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమం చేశారు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమంలో ప్రతి పంచాయతీలో మూడో శనివారం గ్రామాల్లో ప్రజలతో మమేకమైతు సంబంధిత ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో డి ఎల్ పి ఓ తిమ్మక్క ఆధ్వర్యంలో చేస్తున్నట్లు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ అధికారి నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమం పంచాయతీ పరిధిలో ఉన్న ప్రాంతాలలో పారిశు ద్ధ్యం బ్లీచింగ్ పౌడర్ చల్లడం వల్ల ప్రాంతాలలో దోమలను నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమం ఉన్నతాధికారుల ఆదేశానుసారం నెలలో ప్రతి మూడో శనివారం చేపడుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా టిడిపి నేత రజనీకాంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**ప్రజాభూమి, వేంపల్లె**

వేంపల్లెలో ఘనంగా టిడిపి నేత సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి (సూరి) పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం టిడిపి నేత రజనీకాంత్ రెడ్డి పుట్టిన రోజు కావడంతో ఆయన అభిమానులు, స్నేహితులు కలిసి ఎంఎస్ ఫుట్ వేర్ షాపులో కేక్ ను కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

## "ప్రచారం కోసం కాకుండా ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో స్వచ్ఛత కార్యక్రమాన్ని అమలు చేయాలి'

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని**

**ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు**



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛంద కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అదేవిధంగా కేవలం ప్రచారాల కోసం మాత్రమే కాకుండా చిత్తశుద్ధితో పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ స్వచ్ఛత ఆవశ్యకతను ఇతరులకు తెలియజేస్తూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని దెందులూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని, నియోజకవర్గం లోని గ్రామాలు అన్నీ కూడా స్వచ్ఛతకు నిదర్శనంగా నిలిచేలా చేయాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలువురు కూటమి నాయకులు అధికారులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరం దెందులూరు గ్రామ కోడళ్లో మానవహారం నిర్వహించి స్వచ్ఛత యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానికంగా ఉన్న డ్రైయిన్ లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ స్వచ్ఛత అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కేవలం ప్రచారాల కోసం, ఫోటోలు కోసం మాత్రమే కాకుండా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా చిత్తశుద్ధితో అమలు చేసి స్వచ్ఛత ఆవశ్యకతను పాటించాలని, దెందులూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కూడా పరిశుభ్ర వాతావరణాన్ని నెలకొల్పాలని, ఎక్కడా కూడా చెత్త, మురుగు నీరు పేరుకుపోకుండా చూడాలని, గ్రామాల్లో పరిసరాలు అందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు,పలు శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడి సొంత ఇంటి కలను సాకారం చేస్తాం

**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**ప్రజాభూమి ప్రతినిధి,దెందులూరు**



నియోజకవర్గంలో గ్రామీణ స్థాయిలోని ప్రతి పేదవాడికి మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని ఉచితంగా అందించి వారి సొంత ఇంటికలను సాకారం చేయడానికి చర్యలు చేపట్టినట్టు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం నియోజకవర్గంలోని పలువురు కూటమి నాయకులు,అధికారులు, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్టీయార్ వర్ధంతి సందర్భంగా దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి ఎన్టీయార్ విగ్రహానికి పూల మాల వేసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఘనంగా ఎన్టీయార్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కి వివరించగా సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో పేదలకు ఇళ్ల స్థలాలు నిర్మిస్తామంటూ జగన్ మోసం చేశారని, నివాసయోగ్యంకాని ప్రదేశాలను ప్రజలకు కేటాయిస్తూ వాళ్లని మోసం చేశారని,కాలనీల నిర్మాణాల పేరుతో కోట్లాది రూపాయల ప్రజల సొమ్మును వైసిపి నాయకులు దోచుకున్నారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవాడి సొంతం ఇంటి కలను సాకారం చేసేలా చర్యలు చేపట్టి వారికి అండగా నిలుస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాభూమి,బుట్టాయగూడెం**



మండలంలోని వివిధ గ్రామాలలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు కండ్రికగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి,, మాట్లాడుతూ ఎన్టీఆర్ 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించుతూ అధికారాన్ని కైవసం చేసుకుని,, చరిత్ర సృష్టించారని చెప్పారు. ఆ తరువాత మూడు దఫాలు, 7 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పనిచేసిన ముఖ్యమంత్రిగా నిలిచారని గుర్తు చేశారు. దేశ రాజకీయాలలో పెను సంచలనాలను సృష్టించారని, పాలనలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు. కిలో రెండు రూపాయలకే బియ్యం ప్రపంచ దృష్టిని ఆకర్షించారని చెప్పారు. చలనచిత్ర రంగంలో ఆయన అందుకున్న విజయాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రపంచానికి తెలుగువారి గొప్పతనాన్ని ఎలుగెత్తి చాటిన జాతి పురుషుడని కొనియాడారు. ఈ ప్రాంత గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్.టి. ఆర్ కోట రామచంద్రపురంలో ఐటిడిఎ ను ఏర్పాటు చేశారని తెలిపారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసారు. అనంతరం బుట్టాయగూడెం కొమ్ముగూడెం సెంటర్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కోసం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్.

**పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు.**

**ప్రజాభూమి,బుట్టాయగూడెం**



ఆరోగ్యవంతమైన సమాజం కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా స్వచ్ఛ ఆంధ్ర,– స్వచ్ఛ దివస్ అని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో కె.జ్యోతి, తహసిల్దార్ చలపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రమంతటా నెలలో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయంగా ప్రకటించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆదేశాలతో మండలంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గత ప్రభుత్వంలో చెత్త మీద కూడా పన్ను వేసిన సంఘటనలు చూసామని, కానీ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రజారాజ్యానికి పెద్దపీట వేసి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ లాంటి కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు.ప్రతి నెల మూడవ శనివారం అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అంకిత భావంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రారంభించడం పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. ఎన్నో రంగాలలో ప్రగతి సాధిస్తున్న భారతదేశం పారిశుద్ధ్యంలో వెనుక పడటం విచారకరం అన్నారు.ర్యాలీ అనంతరం స్థానిక నెహ్రూ బొమ్మ సెంటర్లో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ, ఎంపీడీవో కె. జ్యోతి, తహసిల్దార్ చలపతిరావు, ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ మురళీకృష్ణ, ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు, ఏ టి డబ్ల్యూ ఓ శ్రీవిద్య, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఇ.తులసి, వెలుగు ఏపీఎం పద్మావతి, జనసేన పార్టీ నాయకులు కరాటం సునీల్, కైకాల సూరిబాబు, తీగల గోపాలకృష్ణ, దండాబత్తుల ఫణి కుమార్, డ్వాక్రా మహిళలు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి ప్రతీక రక్తదానం :మంత్రి వాసంశెట్టి సుభాష్



ప్రజాభూమి రామచంద్రపురం

మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానమని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్థంతి సందర్భంగా రామచంద్రపురం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం చేస్తే ఆకలి తీరుతుందని, రక్తదానం చేస్తే నిండు ప్రాణాలను కాపాడతామని అన్నారు. సేవాదక్షతకు మారుపేరుగా, పేదల పక్షపాతిగా స్వర్గీయ ఎన్టీఆర్ సేవలు, ఆశయాలు ఆదర్శంగా తీసుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌముడుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా, గొప్ప మానవతా వాదిగా ఎన్టీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. సమాజంలో మానవ రక్తాన్ని ఉత్పత్తి చేయలేమని, రక్తదానం చేయడం ఒకటే మార్గమని మంత్రి సుభాష్ అన్నారు. రక్తదానం ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకుని స్వచ్ఛందంగా రక్తం దానం చేయాలన్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే రామచంద్రపురంలో రక్తనిధి ఏర్పాటు చేస్తామన్నారు. రక్తానికి కులం, మతం, వర్గం,ప్రాంతం వంటి బేధాలు ఉండవని, కేవలం ప్రాణం కాపాడడం మాత్రమే తెలుసు అన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం , జనసేన ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్యులు సిబ్బంది, శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

# కోనసీమ జిల్లా డిఆర్ఓగా రాజకుమారి....!

ప్రజాభూమి,
రామచంద్రపురం.



నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మూడవ జిల్లా రెవెన్యూ అధికారిగా బి ఎల్ ఎన్ రాజకుమారి శనివారం పదవి బాధ్య తలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్చార్జి డిఆర్ఓ గా వ్యవహరిం చిన స్థానిక ఆర్డిఓ కె మాధవి నుండి ఆమె పదవి బాధ్యతలు స్వీక రించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభి వృద్ధి సంస్థలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పని చేసి బదిలీపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వచ్చి జిల్లా రెవెన్యూ అధికారిగా బిఎల్ఎన్ రాజకుమారి పదవి బాధ్యతలను స్వీక రించారు ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ని ఆయన చాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలి శారు.

# పరిసరాల పరిశుభ్రతలో పౌరులందరూ భాగస్వామ్యం కావాలి....!

**రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్.**

ప్రజాభూమి,రామచంద్రపురం.




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పౌరులందరూ భాగస్వామ్యం కావాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మున్సిపల్ కార్యాలయం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు పరిసరాల పరిశుభ్రతపై ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు,న్యాయవాదులు , స్వచ్ఛంద సేవా సంస్థలు తదితరుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి నుంచి ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇళ్లతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని మంత్రి తెలిపారు. రాష్టాన్ని స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దుకోవడంలో పరిశుభ్రత ఎంతో కీలకమన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని పరిశుభ్ర నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు భాగస్వామిలవ్వాలని పిలుపునిచ్చారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వలన దోమలు పెరగడం తద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. కొంత సమయాన్ని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కేటాయించాలని తద్వారా ప్రజలందరి ఆరోగ్యాలు బాగుంటాయన్నారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం , ఇంటి దగ్గర, పనిచేసే చోట పరిశుభ్రతలో మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా స్వచ్ఛ్ ఆంధ్రగా తీర్చిదిద్దుకోవడంలో ప్రజలందరూ భాగస్వామ్యం అవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారందరితో వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించేలా మంత్రి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో రామచంద్రపురం జనసేన పోలిశెట్టి చంద్రశేఖర్, కాజులూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు బోండా వెంకన్న, టౌన్ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, బోండా నరసింహ నాయుడు, రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి దేవరకొండ అఖిల, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ ఒమ్మి అయ్యప్ప నాయుడు, మండల న్యాయ సేవాధికార సంఘం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేత డాక్టర్ శ్రీరామారెడ్డికి అంతిమ వీడ్కోలు...!

**పార్థవ దేహానికి ఎమ్మెల్సీ తోట ఘన నివాళి.**

**బారీగా తరలివచ్చిన అభిమానులు బంద్ వర్గం**

ప్రజాభూమి, కాజులూరు.



తీర్థయాత్రలకు వెళ్లి అరుణాచలంలో గుండెపోటుతో మృతి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, గొల్లపాలెం పిఏసిఎస్ మాజీ చైర్మెన్ డాక్టర్ సత్తి శ్రీరామారెడ్డికి భారీగా తరలివచ్చిన అభిమానులు బంధు వర్గం అంతిమ వీడ్కోలు పలికారు.దీంతో శనివారం గొల్లపాలెంలో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. విషయం తెలిసిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు గొల్లపాలెం చేరుకుని శ్రీరామారెడ్డి పార్థవదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.ఇదిఇలా ఉండగా శ్రీరామారెడ్డి తన భార్య ఏపీపీ సత్తి గంగాదేవితో కలసి గత ఆరు రోజుల క్రితం తీర్థయాత్రలకు వెళ్లిన డాక్టర్ శ్రీరామారెడ్డి శుక్రవారం తెల్లవారుజామున తమిళనాడు రాష్ట్రం అరుణాచలంలో గిరి ప్రథక్షణ చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతిచెందిన విషయం పాఠకులకు తెలిసిందే. శనివారం తెల్లవారు జామున శ్రీరామారెడ్డి బౌతికకాయం స్వగ్రామం గొల్లపాలెం చేరుకుంది. బందుమిత్రులు, అబిమానుల ఆద్వర్యంలో శనివారం అంతిమయాత్ర నిర్వహించి అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. 24 సంవత్సరాలుగా కరప, కాజులూరు మండలాల్లో సుమారు 20 గ్రామాల ప్రజలకు విశేషంగా వైద్య సేవలందిస్తున్న డాక్టర్ శ్రీరామారెడ్డి మరణవార్త విని ఆయన అభిమానులు. స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు. మాజీ ఎంపీపీ బొడ్డు విష్ణుమూర్తి, విశ్రాంత జిల్లా బిసీ సోషల్ వెల్ఫెయర్ అధికారి సనపల ధనరాజు, పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పలువురు స్థానిక ప్రజాప్రతినిదులు డాక్టర్ శ్రీరామారెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడకు తరలి వచ్చిన పలువురు ప్రముఖులు శ్రీరామారెడ్డి సేవలను కొనియాడి, ఆయన ఇక లేరన్న చేదువార్త జీర్ణించుకోలేకపోతున్నారు.

# తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్ ....!

**స్వచ్ఛ ఆంధ్ర వైపు పయనిద్దాం డాక్టర్ చప్పిడి .**

ప్రజాభూమి, రామచంద్రపురం.

తెలుగు ప్రజల గుండెచప్పుడు, ఆరాధ్య దైవం తెలుగు కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు మన అన్న నందమూరి తారక రామారావు అని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు . మండల కేంద్రమైన కరప గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి ఫొటోస్ ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా కలెక్టర్ శాన్మోహన్ తో కలిసి గ్రామంలో పర్యటించారు .ఈ సందర్భంగా గ్రామంలోని డంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక సమస్యలను కలెక్టర్ దృష్టికి జనసేన నాయకులు భోగి రెడ్డి గంగాధర్ మండల అధ్యక్షులు దేవి వెంకన్న బిజెపి నాయకులు దుర్గారావు వారితో కలిసి తీసుకు వెళ్లి చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా నడకుదురులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కరప సర్పంచ్ సాదె ఆశాజ్యోతి, ఎండిఓ అనుపమ,శానిటరీ సిబ్బంది , జగ్గారావు మండల టిడిపి అధ్యక్షురాలు వెంకటలక్ష్మి స్థానికులు పాల్గొన్నారు అలాగే నడకుదురు గ్రామ సర్పంచ్ దేగల లలిత కుమారి చంద్రశేఖర్ అలయన్స్ గవర్నర్ వనమి శ్రీనివాసరావు జయేంద్ర బాబు గొల్లపల్లి శేఖర్ కోతల గోవిందు పబినీడి సూరిబాబు గ్రామ కార్యదర్శి వారిజ, షైనీ నాగసత్య పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .అలాగే దివంగత మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నడకుదురు జనావళి వృద్ధుల ఆశ్రమంలో వెంకటేశ్వర చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు.



# ఇంచార్జ్ మంత్రుల పనితీరులో మంత్రి సుభాష్ కు ప్రదమ స్థానం....!

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల్లో నియమించిన ఇన్చార్జి మంత్రుల్లో రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే , రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి ప్రథమ స్థానం దక్కింది. దీంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ కు ప్రజాసేవలో మరింత బాధ్యత పెరిగింది.రాష్ట్రంలో ఇంచార్జ్ మంత్రులుగా తమకు కేటాయించిన జిల్లాలలో మంత్రులు ఎన్ని పర్యాయాలు పర్యటించారు? ఆయా జిల్లాలలో ప్రభుత్వ పథకాలు అమలు తీరు, టిడిపి సభ్యత్వ నమోదు, ఇన్చార్జ్ మంత్రులు అక్కడ ఎలా పనిచేస్తున్నారు? తదితర విషయాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ర్యాంకులు కేటాయించారు. ఈ ర్యాంకుల కేటాయింపులో కృష్ణ జిల్లాకు మొదటి స్థానం దక్కింది. కాగా కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రిగా రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రస్తుత రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాస్ అక్కడ పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా ఈ జిల్లాకు ఇన్చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న వాసంశెట్టి సుభాష్ ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే కృష్ణాజిల్లా మంత్రిగా వాసంతి శెట్టి సుభాష్ ప్రథమ స్థానంలో ఉండటం పట్ల రామచంద్రపురం నియోజకవర్గ కూటమి శ్రేణులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీ రామారావు 29 వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన వర్మ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం శనివారం నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు గారి 29 వర్ధంతిలి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించాలని ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ పిఠాపురం మండలం విరవాడ, నరసింగపురం మరియు పిఠాపురం టౌన్ పార్టీ ఆఫీస్, బంగారమ్మ రావి చెట్టు, మిరపకాయల వీధి, ఇందిరానగర్ లలో పూలమాలలు వేసి నివాళుర్పించారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు జల్లూరు, గొల్లప్రోలు టౌన్, చిన్న జగ్గంపేట, తాటిపర్తి గ్రామాలలో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ నిరుపేదలు సమస్యలు తీర్చడానికి ఏర్పచిన పార్టీనే తెలుగుదేశం పార్టీ అని, పేదవారి ఇంట్లో పుట్టిన పార్టీ అని, సంక్షేమం అంటే తెలుగుదేశం పార్టీ అని, స్వర్గీయ ఎన్టీఆర్ మొట్టమొదటి సారిగా పెన్షన్ ప్రవేసపెట్టింది, కిలో బియ్యం రెండు రూ.లకే ఇవ్వడం, మహిళలకు ఆస్తిలో సగం వాటా చట్టం, బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం, తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి అన్న ఎన్టీఆర్అని, ఆయన బాటలో అతను ఆశయాలకు అనుగుణంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తాయున్నారు.

# శానిటేషన్ సరిగా లేకపోవడం వల్లే ఆరోగ్యానికి గురవుతున్నారు

**తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ**

ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం మండలం ప్రత్తిపాడులో పర్యటించి గ్రామంలో పారిశుద్ధ్యం, ప్రజలు అరోగ్య పరిస్థితి తెలుసుకున్నా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ. ఈ సంధర్భంగా మాట్లాడుతు బి.ప్రత్తిపాడులో కనుమ రోజున ఒక వ్యక్తి చనిపోవడం జరిగింది. ఇతను చనిపోయాడని అనుమానం గ్రామస్తుల్లో కలదు. తదుపరి పెన్నండు మందికి వీరేచనాలు, జ్వరంతో కొందరూ హాస్పటల్లో చేరి వైద్యం తీసుకోవడం జరిగింది. అందులో కొంతమంది ఫుడ్ పాయిజన్ తో అవడం వలన హాస్పిటల్ కి చేరడం జరిగింది. ఈ రోజు గ్రమంలో మేము ఏదైతే చూసామో పెద్దావిడకి అయితే డైరెక్ట్ గా డాక్టర్ వచ్చి ట్రీట్మెంట్ చేస్తున్నారు. ఈ గ్రామంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పి, 24 గంటలు 2 పీహెచ్ డాక్టర్స్ డ్యూటీ వేయడం జరిగింది. అదేవిధంగా రాత్రి సమయంలో కూడా ఏదైనా జరిగిన వెంటనే హాస్పిటల్ తీసుకెళ్లి విధంగా, ఫస్ట్ ఎయిడ్ చేసే విధంగా ఒక డాక్టర్ ని పెట్టడం, అదేవిధంగా మరి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఏదేమైనా ఈ గ్రామంలో శానిటేషన్ ఇవన్నీ కూడా పెంచాలని అధికారులకు తెలియజేయడం జరిగింది. కూటమీ ప్రభుత్వంలో గౌ.చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి కొనిదెల పవన్ కళ్యాణ్ ప్రజల యొక్క ఆరోగ్యాలకి అదే విధంగా గ్రామాల పరిశుభ్రతకి పెద్దపీట వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సకుమల్ల గంగాధర రావు, బొజ్జ సూరిబాబు, బొజ్జ రాంబాబు, అడ్డగర్ల శివ, నుతాటి ప్రకాష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బొమ్మలు, భజనలు భజే భజే, ఆశలు, ఆశయాలు హరే హరే

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపుర పట్నంలో మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక బంగారమ్మ తల్లి రావి చెట్టు సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఒక కలం పోటుతో మద్యపానాన్ని నిషేధించిన ఎన్టీఆర్ కి జోహార్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు డాక్టర్. ఎన్ .సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ కలలుగన్న మద్య రహిత సమాజ స్థాపనకి ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. నేడు అధికార టిడిపి పాలకులు ఎన్టీఆర్ బొమ్మల దగ్గర భజనలు చేస్తున్నారని అన్నారు. ఎన్టీఆర్ ఆశలను ,ఆశయాలను గాలికి వదిలేసారని అని అన్నారు. ఎన్టీఆర్ నివాళులర్పించడం అంటే సంపూర్ణ మద్యపానం నిషేధమే అని అన్నారు. దసలవారీగా మద్యాన్ని నిషేధించాల్సింది పోయి, రోజు రోజుకి మధ్యాహ్నం ఒక ఆదాయ వనరుగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మద్యపానం వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు కరణం విశ్వనాథం ,భాస్కర ఆచార్యులు, వనపర్తి సూర్యనారాయణ , వేమగిరి తరుణ్ ,కొయ్యల రమణ, పప్పుల వీరబాబు ,ఈగల త్రిమూర్తులు ,కే అప్పారావు, డి సత్యనారాయణ రెడ్డి ,ఎస్ ఎఫ్ ఐ సిద్దు , మిరియాల చంటి, వరద వీరభద్ర రావు పాల్గొన్నారు.



# తుని లో ఎన్టీఆర్ వర్ధంతి

**తమ్ముళ్ళు ఘన నివాళి**

ప్రజాభూమి,తుని

. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావుకు తెలుగు దేశం శ్రేణులు ఘన నివాళ్ళ అర్పించారు.సినీరంగంలో మకుటం లేని మహారాజుగా రాజకీయ రంగంలో తిరుగులేని మహాశక్తి ఎన్టీఆర్. విప్లవాత్మక సంస్కరణలతోరాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించిన తెలుగు తేజం ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల ప్రదాతగా నిలిచారని టీడీపీ నేతలు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తుని నియోజకవర్గంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలకు తెలుగు దేశం నేతలు పుష్పాంజలి ఘటించారు.. తొండంగి మండలం శృంగ వృక్షం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్నికి సీనియర్ నేత యనమల రాజేష్ హాజరైయ్యారు.పార్టీ శ్రేణులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన యనమల రాజేష్ తెలుగువాడి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోడా వెంకటరమణ, కొయ్యకేశవ్ కొయ్యా సూరిబాబు, దూలం అప్పారావు,బొబ్బాది నర్సింహమూర్తి,గుండపునీడి సూరిబాబు,కొరుప్రోలు నూకరాజు, సుంకర చక్రవర్తి,నేపా కృష్ణ,ఉండ్రాసపు గంగాధర్,అడపా సూర్య చక్రం తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా ఏవీ నగరంలో ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.సీనియర్ నేత యనమల నాగేశ్వర్రావు మాజీ జడ్పీటీసీ యనమల కృష్ణతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్బంగా మాట్లాడుతూ మండల వ్యవస్థ ను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన జనహృదయుడు ఎన్టీఆర్ అన్నారు ఈకార్యక్రమంలో యనమల సత్యనారాయణ,యనమల పెదబాబు,కొయ్యా శ్రీను తదితరులు పాల్గొన్నారు తుని కూటమి కార్యాలయం వద్ద దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరిగింది.పార్టీ నేతలతో కలిసి మాజీ మున్సిపల్ చైర్మన్ ఇనుగంటి సత్యనారాయణ ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అన్నదానం నిర్వహించారు ఈకార్యక్రమంలో మోతుకూరి వెంకటేష్ మల్ల గణేష్,కుక్కడపు బాలాజీ ,సాపిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# త్రిమూర్తి స్వామికి బీజేపీ నేతల పరామర్శ

**హేమ శంకర్ కు ఘన నివాళి**

ప్రజాభూమి తుని

తుని సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామిని కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ పరామర్శించారు.త్రిమూర్తి స్వామి కుమారుడు హేమశంకర్ గుండెపోటుతో ఇటీవల మృతి చెందారు.ఈనేపథ్యంలో పార్టీ నేతలు వెలుగుల గోపాలకృష్ణ కాదంబర రామకృష్ణ,అనురుద్ వర్మ, ఆకెళ్ళ శాస్త్రి లతో కలిసి ఎస్ అన్నవరంవచ్చిన రామ్ కుమార్ సిటీ కేబుల్ సీఈవో హేమశంకర్ కు ఘన నివాళి అర్పించారు



# తేట గుంటలో ఎన్టీఆర్ వర్ధంతి

**రోగులకు పండ్లు పంచిన యనమల రాజేష్, గజ్జి అప్పలరాజు**



**ప్రజాభూమి తుని**

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్బంగా తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పలు సేవాకార్యక్రమాలు నిర్వహించింది. దివంగత ముఖ్యమంత్రి ఆంధ్రుల ఆరాధ్యుడు నందమూరి తారకరామారావు వర్ధంతిని తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తేట గుంట ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజ్జి అప్పలరాజు, గజ్జి రాంబాబు,కోడా వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**ప్రజాభూమి కోటనందూరు**



కాకినాడ జిల్లా, కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-85 10వ తరగతి బ్యాచ్ ఆత్మీయ సమావేశం కోటనందూరులో ఘనంగా జరిగినది. సుమారు 40 సంవత్సరములు తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకోవడం వల్ల భావోద్వేగానికి లోనయ్యారు. ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఈ బ్యాచ్ లో చనిపోయిన పూర్వ విద్యార్థుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్య నేర్పిన గురుదేవులు స్వామినాయుడు మాస్టారు, సత్యనారాయణ మాస్టారు, మోహన్ కృష్ణ మాస్టారు ఈ కార్యక్రమానికి హాజరయ్యారయ్యి తమ ఆనందాన్ని పంచుకున్నారు. గురుదేవులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ సందర్భంగా గురుదేవులు మాట్లాడుతూ 40 సంవత్సరములు తర్వాత పూర్వ విద్యార్థులు కలవడం, మమ్ములను జ్ఞాపకం చేసుకొని ఆహ్వానించి సత్కరించడం చాలా ఆనందంగా ఉందని జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు సాగాలని, భార్యాబిడ్డలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని దీవించారు. అనంతరం గురుదేవులకు మెమెంటో లు ప్రధానం చేశారు.

# చిరస్మరణీయుడు ఎన్టీఆర్

**ప్రజాభూమి, వి.ఆర్.పురం**



నందమూరి తారక రామారావు రాజకీయాల్లో విప్లవాన్ని తీసుకొచ్చారని, కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని, పేదలకు ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్ చిరస్మరణీయుడు అని, ఆయుర్వేద వైద్యుడు, జె కె సి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్, టీడీపీ మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు అన్నారు. రేఖపల్లి జంక్షన్ వద్ద దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి ని మండల టిడిపి ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు ఆచంట శ్రీనివాసరావు, ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ కు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు అంటే ఒక వర్సిటీ అని జాతికి మార్గదర్శమని అటువంటి వారికి మరణం ఉండదని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం టీడీపీని స్థాపించారని, 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ను సీఎం చేశారని గుర్తుచేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగు వారంతా ఒకటేనని నందమూరి తారక రామారావు చాటి చెప్పారని ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యమంలో జడ్పిటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, వైస్ ఎంపీపీ వడ్డాణవు భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ వాళ్ల వెంకటేశ్వర్లు రెడ్డి, అకోజు భాగ్యలక్ష్మి, సోడి వెంకమ్మ, సవలం రాజేంద్ర ప్రసాద్, బొర్రా నరేష్, పాయం రామారావు, కోట్ల బాలయ్య, బీరక సూర్యప్రకాష్ రావు, ముత్యాల సిద్దూ, గొంది చంద్రయ్య, జంగాల మల్లీ కార్జునరావు, కారం శిర్మీయ్య, పెందుర్తి సుదర్శనరావు, ముత్యాల చంద్రశేఖర్, అకోజు రంగచారి, రేవు సింహచలం, బొర్రా నర్సింహరావు, మామిడి రాజు, ముత్యాల రాంబాబు, కోట్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత.

**టిడిపి అధ్యక్షులు మోహన్ రావు.**

**ప్రజా భూమి గండేపల్లి .**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చని , పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎంపీడీవో నాతి బుజ్జి ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. గండేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అన్ని శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమం లో భాగంగా నూతన సంవత్సరం పరిశుభ్రతకు నాంది అనే అంశంతో పరిశుభ్రతా కార్యక్రమాలు, మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. గ్రామమంతా తిరిగి ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ర్యాలీలు నిర్వహించారు. నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎంపీడీవో అన్నారు . ఈ కార్యక్రమం లో మండల క్లస్టర్ ఇన్చార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ చౌదరి, యలమాటి కాశి, సుంకవల్లి రమేష్,తహసీల్దార్ ఆర్ శ్రీనివాస్, పైలా వెంకన్న, ఏవో చందర్రావు, ఏపీఓ ఆర్ గంగాభవాని, సీసీలు బాబురావు, పోసమ్మ, యానిమేటర్లు యానిమేటర్లు,నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం మనందరి బాధ్యత.

**జగ్గంపేట సిఐ వైఆర్కె శ్రీనివాస్**

**ప్రజా భూమి గండేపల్లి.**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం గండేపల్లి ఎస్సై శివ నాగబాబు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సిఐ వైఆర్కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం స్టేషన్ సిబ్బందితో కలిసి పోలీస్ స్టేషన్ చుట్టూ ఉన్న చెత్తను తొలగించారు. పరిసరాల పరిశుభ్రతకు నా వంతు కృషి చేస్తానని సిఐ అన్నారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి

**ప్రజాభూమి గండేపల్లి**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని యువ నాయకులు మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ టిడిపి కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాస్తి వసంత్ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నటునిగా,ప్రజానాయకునిగా, కోట్ల మంది ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానంసంపాదించుకున్నారన్నారు .అలాగే తన నటనతో రాజకీయ సామర్థ్యంతో తెలుగువాడి గొప్పతనాన్ని ప్రపంచపు నలుదిశలా వ్యాపింపజేశారు అని అన్నారు. అలాంటి మహానుభావుడిని స్మరించుకోవడం తెలుగు ప్రజల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె అబ్బన్న, సుంకవల్లి రాజు, గ్రామ సర్పంచ్ కుక్కల ఆనంద్ బాబు, మురారి గ్రామ టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు పంట పొలాల్లో ట్రాన్స్ఫార్మర్ దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పెద్దాపురం డిఎస్పి శ్రీహరిరాజు**

**ప్రజాభూమి గండేపల్లి.**



రైతులు ట్రాన్స్ఫార్మర్ దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మరియు ప్రజలు సైబర్ మోసాలు, ఇంటి దొంగతనాలు బ్యాగ్ లిఫ్టింగ్ నేరాల పట్ల అవగాహన కల్పించుకోవాలని పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం జగ్గంపేట సిఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాళ్లూరు గ్రామం నందు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు హాజరయ్యారు. ఈ సభలో ఇంటి నేరాలు నివారణ ,డ్రగ్స్ వద్దు బ్రో, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఇంటి దొంగతనాలు మోటార్ సైకిల్ దొంగతనాలు, బ్యాక్ లిఫ్టింగ్ దొంగతనాల నివారణ, మహిళా రక్షణ అవేర్నెస్, స్కూల్ పిల్లలను ఆటోలలో ఎక్కించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని పలు విషయాలపై , గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ఎస్సై శివ నాగబాబు పోలీసు సిబ్బంది ఉన్నారు.

# మంచికి మారుపేరు ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి



**ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం చేసిన మురళీ కృష్ణంరాజు**

**ప్రజాభూమి శంఖవరం**

ఎదుటివారికి కష్టమంటే నేనున్నానని చెప్పి వారికి అండగా నిలబడతారు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళి కృష్ణంరాజు. ప్రత్తిపాడు మండలం వాకపల్లి గ్రామానికి చెందిన మురుకుర్తి రాణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. మురుకుర్తి అప్పన్న ప్రమాదంలో మరణించారు. రెండు కుటుంబాలను ముదునూరి శనివారం పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని ఇరువురికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసి మంచికి మారుపేరుగా నిలిచారు మురళి కృష్ణమరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎవరికి ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలబడుతానని, వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటానని, రాజకీయాలకతీతంగా తన వంతు సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బర్ల గోవిందు, ఆదినారాయణ, గింజాల సత్తిబాబు, గొర్ల రమణ, సింహాద్రి, కిల్లాడి నూకరాజు, కోన బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండె చప్పుడు ఎన్టీఆర్: సురేష్, శివ

**ప్రజాభూమి,శంఖవరం**



తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, రాజకీయాల్లో నవ శకానికి నాంది పలికి, ఎన్నో సంక్షేమ పథకాలు అందించి తెలుగు వారి గుండెచప్పుడు గా ఎన్టీఆర్ స్థానం సంపాదించుకున్నారని టిడిపి సీనియర్ నేతలు బద్ది రామారావు, వెన్నా శివ, పర్వత సురేష్ అన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నవరంలో టిడిపి శ్రేణులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సురేష్, శివ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పని చేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల తెలుగు ప్రజలకు ఆత్మబంధువయ్యారని కొనియాడారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత ఎన్టీఆర్ అని, సమాజాన్ని దేవాలయంగా, ప్రజలను దేవుళ్ళుగా చూసే ఎన్టీఆర్ తత్వాన్ని చంద్రబాబు, లోకేష్ పునరుద్ఘాటించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లి వీరభద్రరావు, బద్ది రమణ, రామకృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ, రాజాల చిట్టిబాబు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురై వ్యవసాయ కూలీకి అస్వస్థత



**ప్రజభూమి, వి.ఆర్.పురం**

వ్యవసాయ పొలంలో పనులు చేస్తూ పాము కాటుకు గురై వ్యవసాయ కూలీ ముత్యాల నాగరాజు అస్వస్థతకు గురైన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధి సీతంపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నాగరాజు లంక పొగాకు తోటలో పొగాకు కోస్తుండగా రక్తపింజర పాము కాలు మీద కాటు వేసింది, దీంతో తోటి కోలేదు రేకపల్లిలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యురాలు ధనలక్ష్మి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం కూనవరం మండలంలోని కోతులు గుట్ట వైద్యశాలకు తరలించారు.

# జగ్గంపేటలో ఘనంగా ఎన్.టి.ఆర్ వర్ధంతి...

**టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి నివాళులు అర్పించిన టిటిడి బోర్డు సభ్యులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...**

**భారీ అన్న సమారాధన ...**

**ప్రజాభూమి జగ్గంపేట**



తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతిని జగ్గంపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయం లోను, జగ్గంపేట సెంటర్లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక జగ్గంపేట సెంటర్ వద్ద ఉన్న ఎన్.టి.ఆర్ విగ్రహం వద్దకు వెళ్ళి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. అందరితోపాటు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఎన్టీఆర్ విగ్రహం వద్ద కూర్చుని భోజనం చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పిన మహనీయుడు ఎన్.టి.ఆర్ అన్నారు. రాష్ట్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన మహా నాయకుడు ఎన్.టి.ఆర్ అన్నారు. ముసలి వారికి, భర్త చనిపోయిన అక్క చెల్లెమ్మలకు ఫించను పథకాన్ని తీసుకువచ్చిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ అన్నారు. మహిళలకు ఆస్థిలో హక్కు, స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ వంటి అనేక సంస్కరణలు తీసుకువచ్చారన్నారు. 'సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు' అని ఎన్.టి.ఆర్ విశ్వసించిన సిద్ధాంతాన్ని ప్రతీ ఒక్కరూ పాటించాలన్నారు. ఆయన స్ఫూర్తితో జగ్గంపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని ఇంకా గ్రామాల్లో సాగునీరు త్రాగునీరు, విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ తీసుకొచ్చేందుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు కి నివేదికలు పంపించామని ఆయన మనకు అన్ని విధాలా సహకరించడానికి సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఆ డబాల భాస్కరరావు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, కన్నబాబు, భరత్ బాబు, మంగ రౌతు రామకృష్ణ, జీను మణి బాబు, పాండ్రంకి రాంబాబు, కందుల చిట్టిబాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, యర్రంశెట్టి బాబ్జి, దాసరి సీతారామకృష్ణ, కంచుమర్తి రాఘవ, సుంకవిల్లి రాజు, దాపర్తి సీతారామయ్య, పాఠం శెట్టి మురళీకృష్ణ, కుంచే తాతాజీ, సర్పంచులు అడబాల ఆంజనేయులు, భూసాల విష్ణు, సర్వసిద్ధి లక్ష్మణరావు, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, పంచికట్ల రామకృష్ణ యాదవ్, మండల మహిళా అధ్యక్షురాలు నకిరేడ్డి సూర్యవతి, పోలినాటి ధర్మానందకుమారి, గెద్దాడ సత్య వేణి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన నాయకులు గుల్లంపూడి నాగేశ్వరరావుమాతృమూర్తి మృతి.

**ప్రజాభూమి జగ్గంపేట**



గోకవరం మండలం కామరాజుపేట గ్రామ జనసేన పార్టీ నాయకులు గుల్లంపూడి నాగేశ్వరరావు, మాతృమూర్తి గుల్లంపూడి నూకరాజు,అర్టిస్ట్రోక్తో మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, కామరాజుపేట గ్రామ జనసేన పార్టీ నాయకులు గుల్లంపూడి నాగేశ్వరరావు,గుల్లంపూడి వెంకటేశ్వరరావు,గుల్లంపూడి శేషారావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్

**ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**ప్రజా భూమి జగ్గంపేట**



జగ్గంపేట గ్రామపంచాయతీ కార్యదర్శి వత్సవాయి రాజన్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోనూ జగ్గంపేట మెయిన్ రోడ్ లోనూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పారిశుధ్య సిబ్బందితోను, అంగన్వాడి ఆశా వర్కర్స్ తోను వీధులను శుభ్రపరిచి ర్యాలీ నిర్వహించారు. జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రతినెల లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ప్రతి ఒక్కరూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తమ వంతు సహకారం అందించాలని ప్రతి ఒక్కరూ పరిసరాలను అపరిశుభ్రపరచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మన అందరి ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, పాండ్రంగి రాంబాబు, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కే శ్రీనివాస్, జగ్గంపేట ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, సిడిపిఓ పూర్ణిమ, డ్వాక్రా యానిమేటర్లు, గ్రామపంచాయతీ పారిశుద్ధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సఖిరెడ్డి విజయ్‌బాబు కి

**జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి వెంకట్రావు**

**ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం**



ఏలేశ్వరం ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘము అధ్యక్షులు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు కి 72 వ జన్మదిన సందర్భంగా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు అనుచరులతో కలిసి డాక్టర్ ఎస్.విజయ బాబు ని పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వెంకట్రావు మాట్లాడుతూ ఏలేశ్వరం నగర పంచాయతీ తో పాటు మండలాన్ని కూడా పరిగణలోకి తీసుకుని మండలాన్ని అంతర్నీ కూడా పచ్చదనాన్నింపాలని కోరారు. ప్రకృతిలో నిజమైన స్వచ్ఛమైన ప్రాణవాయువు ఉందని దాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. డాక్టర్ విజయబాబు తో పాటు పలువురు ప్రముఖులు వారు తీసుకున్న నిర్ణయం ప్రకారం నగర పంచాయతీ పరిధిలో ఉన్న పలు వార్డులలో మొక్కల నాటడం సామాన్యమైన విషయం కాదని వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలేటి అనిల్ కుమార్ , సిరిపురపు బాబీ, దొంతంశెట్టి చంద్ర శేఖర్, పలివెల మల్లేశ్వరరావు , పెదిరెడ్డి వీరబాబు , కల్లపల్లి గంగబాబు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపియున్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ మనందరిది

**పీపీ ప్రజా ప్రతినిధులు, ప్రజల ,అధికారుల భాగస్వామ్యం తోనే సాధ్యం**

**నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యక్షంగా భాగస్వామ్యం కావాలి**




**- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

**- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో భాగంగా 12 నెలల కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారము సాయంత్రం స్థానిక బొమ్మూరు రూరల్ రాజీవ్ కాలనీ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి , రాజమండ్రీ రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిసరాల పరిశుభ్రత, మనం నివసించే, తిరిగే ప్రాంతాలలో శానిటేషన్ కార్యక్రమాల రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం సూచనల మేరకు ప్రతి నెలా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌గా పాటించనున్నట్లు, ఆఫ్ స్ఫూర్తి నెల రోజుల పాటు చెయ్యట్టనున్నట్లు పేర్కొన్నారు.ఈ నెల థీమ్ లో భాగంగా జనవరి, 2025 'కొత్త సంవత్సరం- క్లీన్ స్టార్ట్" ప్రారంభించడం జరిగిందన్నారు.మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు ఆదాయ వనరుగా అభివృద్ధి కోసం అడుగులు వేయాలని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా వ్యర్థ పదార్థాలతో రూపొందించిన ప్రాజెక్టు ప్రదర్శించాలని స్పష్టం చేశారు. వీటిని డాక్యుమెంటరీ ఫిల్మ్ చెయ్యాలని కలెక్టరు ఆదేశించారు.శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిమాట్లాడుతూ, మనరాష్ట్ర ముఖ్యమంత్రి దశాబ్దాల క్రితమే విజనరీ తోకూడిప్రజలనిభాగస్వామ్యం చేస్తూ6, జన్మభూమి కార్యక్రమం చేపట్టినట్లు గుర్తు చేశారు. "దైవభక్తి పక్కన పరిశుభ్రత" నినాదంతో ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు సామూహిక క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, చెదరం వంటివి తొలగింపు, పరిసరాల శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు, మొదలైన వాటిలో మూసుకుపోయిన కాలువలను డ్రైయిన్‌లలో పూడిక తీత పనులు చేపట్టడం ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడంజరిగిందన్నారు. కమ్యూనిటీ మరియు పబ్లిక్ టాయిలెట్లను శానిటైజ్ చేయండి వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తానని ప్రతిజ్ఞ తీసుకుని ఆచరణ సాధ్యం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు , పాఠశాలలలో, స్కూల్స్ ప్రాంగణాలలో నిర్వహించి పచ్చదనం పరిశుభ్రతలో అధిక ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా సామూహిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా గ్రామ పంచాయితీ అధికారి ఎమ్. నాగలత, ఎంపిడివో డి . శ్రీనివాస్ రావు, ధవళేశ్వరం సీ ఐ గణేష్, ఈ వో పీఆర్డి ఆర్మ్ స్ట్రాంగ్, ఇతర అధికారులు గ్రామ పంచాయతీ కార్యదర్శి, వి ఆర్వో, సచివాలయం సిబ్బంది, రాజీవ్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు ధరఖాస్తుల ఆహ్వానం

**యువతలో నైపుణ్యాభివృద్ధికి పీఎం ఇంటర్న్షిప్ పథకం**

**కలెక్టర్ పి. ప్రశాంతి**

**ప్రజాభూమిప్రతినిధి,రాజమహేంద్రవరం**



ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు నైపుణ్యం తో కూడిన ఉద్యోగవకాశాలు అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైందని, వీటిని యువత సద్వినియోగం చేసుకోవాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలియజేశారు.శనివారం కలెక్టరు ఛాంబర్ లో " పీఎం ఇంటర్న్‌షిప్ పథకం " గోడ ప్రతులను జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవనిదర్ రామన్, సహాయ సంచాలకులు ప్రదీప్ కుమార్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎమ్. పెరుమాళ్ళ రావు లతో కలిసి కలెక్టరు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించినట్లు తెలియ చేశారు..20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు పీఎం ఇంటర్న్‌షిప్ పథకం ద్వారా అవకాశాలు ఉన్నాయన్నారు. పీఎం ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయన్నారు.విద్యార్హతలను అనుసరించి పీఎం ఇంటర్న్‌షిప్ పథకం అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. ITI నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా BA, BSc, BCom, BCA, BBA, BPharm, B.Tech వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు.భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్ లో నమోదు చేసుకోవాలి అని కోరారు. https://pminternship.mca.gov.in వెబ్సైట్ ద్వారా ఈ పీఎం ఇంటర్న్‌షిప్ పథకం కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున ఉపకార వేతనం అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. పీఎం ఇంటర్న్‌షిప్ పథకం జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు. 21-24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు అని, కావున తూర్పు గోదావరి జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ శ్రీమతి పి. ప్రశాంతి తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 9948995678, 7396740041 నంబర్లను సంప్రదించగలరు.

## నమో అనంత పద్మనాభాయ నమః పద్మనాభుని సహస్రనామ పారాయణతో పూజించండి

**దోసర్లపూడి రమణ రాజు**

**ప్రజాభూమిప్రతినిది,కాకినాడ**



తిరువనంతపురంలో స్వయంభువుగా ఆవిర్భవించిన అనంతపద్మనాభ స్వామి ఆలయం విష్ణునిలయానికి ప్రతీకగా నిలిచిన ప్రపంచ ప్రసిద్ధ క్షేత్రమని భోగి గణపతి పీఠం పేర్కొంది. అనంత పద్మనాభుని ఆరాధించడం వలన ఇహ పర లోక ఐహిక వాంఛలకు తావు లేకుండా సంపూర్ణ మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక సూర్యారావు పేట దూసర్లపూడి వారి వీధిలోని భోగి గణపతి పీఠంలో శ్రీవారి 68వ జపయజ్ఞ పారాయణ జరిగింది. శ్రీవారి సేవకులు పాల్గొని అనంత పద్మనాభుని సహస్రనామ పారాయణతో పూజించారు. 108 వారాల పారాయణలో పాల్గొన్న 5గురు కన్యల కు వివాహాలు జరగడం సంతోషంగా వుందని పీఠం తెలియ జేసింది. బియ్యపు పిండి బెల్లం అరటిపండు మిశ్రమం తో చేసిన 7 ప్రమిదల్లో ఆవునెయ్యితో 7 జ్యోతులు వెలిగించి 7 శనివారాలు శ్రీవారి పాదాల వద్ద సుప్రభాత వేళలో గోవింద సంకీర్తనను నిర్వహిస్తున్నారన్నారు. నవగ్రహ దోషశాంతి ఏల్నాటిశని ప్రభావనివారణ చీడ పీడ కీడు అశాంతి తొలగుతాయన్నారు.పీఠంలోస్వయంభూ దర్శనంతో విఘ్న నివారక కార్యసిద్ధి శ్రీవారిపాదాల వద్ద లోక కళ్యాణ అనుగ్రహం కలుగుతుందన్నారు. తాంబూలాలు ప్రదానం చేసి అభిషేక ధాన్యం పంపిణీ చేశారు.

## ఇంటర్ స్నాక్ క్యాష్యు కార్మికుల 63 రోజుల పోరాటం విజయవంతం

**జే.సి.ఎల్ సమక్షంలో ఫుల్ అండ్ ఫైనల్ సెటిల్మెంట్**

**మూసివేస్తున్న పరిశ్రమలను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని సిఐటియు డిమాండ్**

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**



ఏలేశ్వరం మండలం, చిన్నింపేట గ్రామం నందుగల ఇంటర్ స్నాక్స్ క్యాష్యు ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను శాశ్వతంగా మూసేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించడంతో అందులో పని చేస్తున్న 409 మంది కార్మికులు సిఐటియు అండతో పరిశ్రమను తెరిపించాలని లేనిపక్షంలో కార్మికులకు మెరుగైన ఫైనల్ సెటిల్మెంట్ అందించాలని కోరుతూ చేసిన 63 రోజుల పోరాటం విజయవంత మైనదని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వ శేషబాబ్జి, చెకల రాజకమార్, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు పత్రికా ప్రకటన విడుదల చేశారు.వివరాల్లోకెళ్తే థాయిలాండ్ యాజమాన్యానికి చెందిన ఇంటర్ స్నాక్ పరిశ్రమకు కావలసిన ముడిసరుకు ఎగుమతులు ఆఫ్రికా దేశాలు నిషేధించడం, కోవిడ్ తరువాత అమ్మకాలు పడిపోవడంతో పరిశ్రమను శాశ్వతంగా మూసేస్తున్నామని ప్రకటించడంతో 409 మంది కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కంటితుడుపు పరిహారంతో కార్మికులను వదిలించుకుందామని యాజమాన్యం ప్రయత్నించడంతో సిఐటియు అండతో కార్మికులు పోరుబాట పట్టారు. ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు మరియు పరిశ్రమ నాయకుడు అనిశెట్టి వీరబాబులపై కేసులు పెట్టి నీరుగార్చేందుకు ప్రయత్నించినా కార్మికులు పట్టుదలతో పోరాడి నిర్బంధాన్ని ఎదుర్కొని విజయం సాధించారని తెలిపారు. 63 రోజుల సుదీర్ఘ పోరాటంతో యాజమాన్యం దిగిరాక తప్పలేదన్నారు. ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్ట్ మరియు పేమెంట్ ఆఫ్ గ్రాడ్యుటి యాక్ట్ ప్రకారం కార్మికులకు చెల్లించే క్లోజర్ బెనిఫిట్, గ్రాడ్యుటిలకు అదనంగా కార్మికులు సర్వీసుకు సంవత్సరానికి 20 రోజులు వేతనాన్ని చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. వీటితోపాటు 2015 నుండి 2018 వరకు 4 సంవత్సరాలు ఎగవేసిన ఆర్జిత సెలవుల పరిహారం 60 రోజుల వేతనాన్ని కార్మికులు సాధించుకున్నారు. చట్ట ప్రకారం గ్రాడ్యుటీ వర్తించని 160 మంది కార్మికులకు రెగ్యులర్ కావడానికి ముందు పనిచేసిన కాంట్రాక్టు పిరియడ్ని కూడా లెక్కించి గ్రాడ్యుటీ చెల్లించేందుకు జేసీఎల్ సమక్షంలో ఒప్పందం కుదిరిందని తెలిపారు. నోటీస్ పీరియడ్ మూడు నెలలకు పూర్తి వేతనం మరియు బోనస్ చెల్లించేలా మరియు పరిశ్రమను తిరిగి ప్రారంభిస్తే రిట్రిచ్మెంట్ చేసిన కార్మికులకే ప్రథమ ప్రధాన్యత ఇచ్చేలా రాతపూర్వక ఒప్పందం చేసినట్లు ప్రకటించారు. ఈ పోరాటం విజయవంతానికి సహకరించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ కి, జేసిఎల్ రాణి కి, డిసిఎల్ పొలిశెట్టి శ్రీనివాస్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసారు. సిఐటియు అనుబంధ ప్రజా సంఘాల నాయకులకు, లాయర్ల సంఘ నాయకులకు, స్థానిక ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు విప్లవ అభినందనలు తెలిపారు.

## అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలోఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**



రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఒక్క తెలుగు వారే కాకుండా జాతీయస్థాయిలో భారతీయుల ఆదరణ పొంది చిరస్థాయిగా కీర్తిని అర్జించిన మహా నటుడు, రాజకీయ నేత నందమూరి తారక రామారావు అని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీని పెట్టి 9 నెలల్లో అధికారాన్ని చేపట్టిన మహా నేత ఎన్టీఆర్ అని అన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, ప్రజల వద్దకు అధికారం అనే నినాదంతో మండల పరిషత్తుల ఏర్పాటు వంటి విప్లవాత్మక సంస్కరణలను చేపట్టిన మహానేత ఎన్టీ రామారావు అని అడబాల తెలిపారు. అనంతరం టిడిపి కార్యకర్త బి కే మహేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధరాజు సత్యనారాయణ రాజు , ఓం నమశ్శివాయ ,డాక్టర్ శిరీష, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ ఆంధ్ర స్వేచ్ఛ దివాస్ సక్రమంగా నిర్వహించాలి

**కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**

రాష్ట్ర ప్రభుత్వం శనివారం నుంచి ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో సక్రమంగా నిర్వహించి



స్వేచ్ఛతపై అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని శనివారం కాకినాడ వారి కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..డీఆర్వో జె.వెంకట్రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం పరిసరాలను శుభ్రపరిచారు. కలెక్టర్ కార్యాలయం చుట్టూ ఉన్న పౌరసరఫరాలు, వికాస, వివేకానంద హాలు, డ్వామా కార్యాలయ ఆవరణంలో ఉన్న ప్లాస్టిక్ బాటిల్స్, ఇతర చెత్తను సేకరించి ప్రదేశాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అందరితో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞను చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక అంశాన్ని ఎంచుకుని ఈ స్వచ్ఛ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. "న్యూ ఇయర్-క్లీన్ స్టార్ట్" అనే ప్రత్యేక అంశంతో ఈ జనవరి నెల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాకినాడ కలెక్టరేట్ ఆవరణంలోని పరిసరాలను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో కలిసి శుభ్రం చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ స్వచ్ఛ కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలను భాగస్వామ్యులు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిని ద్వారా స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో సీపీవో పీ త్రినాథ్, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, పౌరసరఫరాల సంస్థ డీఎం ఎం దేవులా నాయక్, వికాస పీడీ కె.లచ్చారావు, జౌళి శాఖ ఏడీ పెద్దిరాజు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, వివిధ సెక్షన్ల సూపరింటెంట్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదనికి గురై అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సహాయం చేసినడాక్టర్ సఖిరెడ్డి

**ప్రజాభూమిప్రతినిది,ఏలేశ్వరం**



ఏలేశ్వరం పకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్సిడెంట్ లో అనారోగ్యానికి గురి అయినటువంటి సమ్మెట్ల శ్రీను అనే వ్యక్తిని పరామర్శించి డాక్టర్ గారు నిత్యవసర వస్తువులను మరియు ఆర్థికంగా సహకరించారు. సహకరించినటువంటి సభ్యులు దాసరి వీర వెంకట సత్యనారాయణ మాస్టారు పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్తాళ్లూరు గొల్లాజీ రావు వరుపుల చిట్టిబాబు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు గొల్లపూడి గణేష్ ముత్యాల గంగరాజు గోళ్ళ నాగేశ్వరరావు ఒక్కొక్కరు వెయ్యి రూపాయలు నగదుగా మొత్తం 6000 రూపాయలను ఇచ్చి ఉన్నారు.వీరందరికీ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం తరపున కృతజ్ఞతలు, ధన్యవాదాలు

## ఎన్టీఆర్ 29వ వర్ధంతిని జె. అన్నవరం టిడిపి నేతలు

**ప్రజాభూమిప్రతినిధి,ఏలేశ్వరం**



విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఈరోజు శంఖవరం మండలం, అన్నవరం గ్రామంలో ఎన్టీఆర్ కు ఘన నివాళి అర్పించిన మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి, స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలుపాల్గోన్నారు.

## పకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఏలేశ్వరం అధ్యక్షుడు డాక్టర్ ఎస్ విజయబాబు ఘనంగా జన్మదిన వేడుక

**ప్రజాభూమిప్రతినిది,ఏలేశ్వరం**



ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఏలేశ్వరం అధ్యక్షులు డాక్టర్ ఎస్ విజయ బాబు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలేశ్వరం నగరంలో మెయిన్ రోడ్ నందు మొక్కలు నాటడం జరిగినది.రెండవదిగా యాక్సిడెంట్ లో గాయపడి మంచాన్ని పడి ఉన్నటువంటి సమ్మెట్ల శ్రీను అనే వ్యక్తి తాపీ పని చేయు వారి దగ్గర లేబర్ వర్క్ గా పని చేస్తున్నటువంటి సమ్మెట్ల శ్రీనును పరామర్శించి డాక్టర్ విజయబాబు నిత్యవసర వస్తువులు మరియు ఆర్థిక సహకారంగా 15 వేల రూపాయలు నగదు ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం సభ్యులు సహకారంతో డొక్కా సీతమ్మ సేవా సంస్థ వారి చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది మూడవదిగా నగర పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధం గురించి రోడ్లమీద వేసేటటువంటి చెత్త గురించి చర్యలు తీసుకోవాల్సిందిగా అని ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ వారికి వినతి పత్రాలు అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘములో నూతనంగా జాయినింగ్ అయినటువంటి వరుపుల చిట్టిబాబు కర్రోతు సత్యనారాయణ తాళ్లూరు గొల్లజీ రావు, తిరగటి సత్యనారాయణ , అలమండ మధు మా సంఘ కార్యదర్శి గోళ్ళ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు కోశాధికారి కోట శ్రీనివాస చక్రవర్తి రౌతు సహదేవుడు డొక్కా సీతమ్మ సేవా సంఘం సభ్యులు గోవిందు ,బుజ్జి, సిరి ఫుడ్స్ కృష్ణ , వెంకన్న, నాగేంద్ర అనేక మంది సభ్యులు పాల్గొనడం జరిగినది.ప్రభుత్వ ఖజానా ద్వారా పెన్షన్ల ను పొందే వారు లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి2025 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోగా సమర్పించాల్సి ఉంటుంది.జనవరి ఒకటో తేదీ తదుపరి సమర్పించిన వాటినీ మాత్రమే పరిగణన లోనికి తీసుకోవడం జరిగింది.

## ఎన్ ఐ సి వెబ్సైట్ "జీవన్ ప్రామాణ్" లో ఆన్లైన్ లో సమర్పించే వెసులుబాటు ఉంది

**- జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



ప్రభుత్వ ఉద్యోగము చేసి పదవీ విరమణ చేసి పింఛన్లు మంజూరు కాబడిన ఫించనుదార్లు మరియు కుటుంబ ఫించనుదార్లు ప్రతి సంవత్సరం సమర్పించవలసిన తమ తమ లైఫ్ సర్టిఫికేట్ ( వార్షిక ధృవీకరణ ప్రమాణపత్రం ) ను జనవరి 1, 2025 నుండి ఫిబ్రవరి 28, 2025 లోపు మాత్రమే విధిగా సమర్పించ వలెనని తూ.గో.జిల్లా ఖజానా అధికారి ఎన్. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆన్లైన్ ద్వారా కూడా సదరు లైఫ్ సర్టిఫికెట్ నిర్ధారణ చేయవచ్చు అని డి టి వో సత్యనారాయణ పేర్కొన్నారు. లైఫ్ సర్టిఫికేట్ ను జీవన్ ప్రమాణ ద్వారా ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించే వెసులుబాటు అందుబాటు లో ఉందని, ఆధార్ సంఖ్య ఆధారంగా బయో మెట్రిక్ గుర్తింపు రిజిస్టర్ మొబైల్ నెంబర్ కు ఓ టీ పి తో కూడి లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలల్సి ఉంటుందన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి ట్రెజరీ కి వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. 2025 కి సంబంధించి లైఫ్ సర్టిఫికేట్ జనవరి 1 2025 తదుపరి మాత్రమే సమర్పించాలని, జనవరి 1, 2025 కి ముందు గా సమర్పించిన వాటిని పరిగణలోకి తీసుకోవడం జరగదన్నారు. ఈ విషయాన్నీ ప్రభుత్వ పెన్షన్ల దారులు గుర్తుంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒక వేళ ముందుగా సమర్పించినప్పటికీ తిరిగి 2025 జనవరి 1 తర్వాత మరోసారి ఫిబ్రవరి 28 లోగా విధిగా సమర్పించాలన్నారు . ఈ విషయాన్ని జిల్లాలోని ప్రభుత్వ ఫించనుదారులు అందరూ గమనించగలరని కోరియున్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్స్ 2025 జనవరి 1 వ తేదీ నుండి ఫిబ్రవరి 2025, 28 తేదీ వరకు మాత్రమే ఆన్లైన్ ద్వారా సిఎఫ్ఎమ్ఎస్ లో పెన్షన్ సొంత లాగిన్ ద్వారా లేదా "ఎన్ఐసి - జీవన్ ప్రామాణ్" ద్వారాలో సబ్మిట్ చేయాలన్నారు. ప్రతి పెన్షన్ దారుడు తప్పనిసరిగా ఫిబ్రవరి 28 లోగా లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని లేని యెడల, ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యనీ వారి పెన్షన్ల ను ఏప్రిల్ నుండి పెన్షన్ నిలుపుదల అవుతుందన్నారు ఈవిషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పదవీ విరమణ, ఫ్యామిలీ పెన్షన్లు పొందుతున్న పెన్షనర్లు ముఖ్యంగా గ్రహించాలి పెన్షనర్ రాష్ట్రంలో ఏప్రాంతంలో నైనా ఉన్నప్పటికీ తనకు దగ్గర్లో నున్న సబ్ ట్రెజరీ ఆఫీసులో జనవరి ఒకటో తేదీ తదుపరి లైఫ్ సర్టిఫికెట్ నేరుగా సమర్పించే చేసే వెసులుబాటు ఉన్నది.తను పెన్షన్ తీసుకొనే సబ్-ట్రెజరీ ఆఫీసుకే వచ్చి లైఫ్ సర్టిఫికెట్ అందచేయాలనే నియమం లేదని గ్రహించాలన్నారు. అలాగే పెన్షనర్ కు ఆండ్రాయిడ్ ఫోన్ గాని ఉన్న ఎడల దానిలో NIC జీవన్ ప్రమాణ యాప్ అలాగే ఆధార్ ఫేస్ రికగ్నైజర్ యాప్ లను ఇన్స్టాల్ చేసుకుని ఇంటి వద్దనే లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయవచ్చునని తెలిపారు.

## ఆర్థిక ప్యాకేజీ తో స్టీల్ ప్లాంట్ కు పూర్వ వైభవం

**ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన**

**కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**

**ప్రజాభూమిప్రతినిధి,కాకినాడ**



నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను గట్టెకించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమని, ప్యాకేజీ తో స్టీల్ ప్లాంట్ పూర్వ వైభవం సాధిస్తుందని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక విలేకరుల తో ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదం తో తెలుగు ప్రజల సుదీర్ఘ పోరాటం, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ నేడు నష్టాల బారిన పడి మనుగడ కష్టమైన తరుణంలో ఆశాదీపం గా కేంద్రం ప్రభుత్వం 11,440 కోట్ల భారీ ప్యాకేజీ ప్రకటించిందన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల భవిష్యత్తు కోసం గతంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అనేక రూపాల్లో చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణను గాలికి వదిలేసి దొంగ దీక్షలు పేరుతో డ్రామాలు ఆడిందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు కూటమి నాయకుల ప్రత్యేక కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘన ద్రవ పదార్థాల వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కు తరలించి రీసైడ్ లింకు వీలుగా అవసరమైన భూమిని సేకరించండి...

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**ప్రజాభూమిప్రతినిధి,అమలాపురం**

అమలాపురం పట్టణం పరిసర గ్రామాలలోని ఘన ద్రవ పదార్థాల వ్యర్థాలను డంపింగ్ యార్డుకు తరలించి రీసైక్లింగ్ కు వీలుగా అవసరమైన భూమి సేకరణ కు చర్యలు చేపట్టాలని స్థానిక మున్సిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగం గా స్థానిక పట్టణ పరిధి లోని 29వ వార్డు నందు ఈదరపల్లి బైపాస్ రోడ్లో గల డంపింగ్ యార్డును ఆయన స్థానిక శాసనసభ్యులు మరియు అమ్ముడా చైర్మన్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తా చెదా రాలను ఎప్పటి కప్పుడు క్లీన్ చేస్తూ వ్యర్థాలను విభ జిస్తూ రీసైక్లింగ్ కు చర్యలు చేప ట్టాలని చెత్తాచెదారాలను తగలబెడితే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని చెత్తాచెదారాలను తగులు పెట్టరాదని పట్టణ పారిశుధ్య అధికారులను ఆదేశించారు. పట్టణానికే కాకుండా చుట్టు పక్కల పరిసర గ్రామాల నుండి వచ్చే వ్యర్థాలను కూడా స్థానికంగా డంపింగ్ చేసి రీసైక్లింగ్ చేసేందుకు అను వైన విధంగా అదనంగా భూసేకరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రాసెసింగ్ రీసైక్లింగ్ కొరకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను మున్సిపల్ అధికారులు రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ఎ ఆనందరావు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధ్యక్షులు అల్లాడ స్వామి నాయుడు మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవం విజయవంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం**




అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక దివ్య కళ్యాణ మహోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో జిల్లా స్థాయి అధి కారులతో కళ్యాణ మహోత్సవాలు సన్నద్ధత ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 4వ తేదీ రథసప్తమి నుండి కల్యాణోత్సవాలు ప్రారంభమై పది రోజులు పాటు గ్రామోత్సవం స్వామివారి దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఐదో తేదీ బుధవారం గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం మాడవీధులలో ఊరేగింపు, ఆరో తేదీ గురువారం హంస వాహనంపై గ్రామోత్సవం శేష వాహనం కార్యక్రమాలు ఉంటా యన్నారు. ఏడో తేదీ శుక్రవారం ఉదయం గజమాల అలంకరణ కార్యక్రమం తదుపరి రాత్రి 10:30 గంటల నుండి తెల్ల వారుజామున మూడు గంటల వరకు స్వామి వారి తిరు కళ్యాణోత్సవం భద్రాద్రి రాముల వారి మాదిరిగా ఆరుబయట ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు తదుపరి భక్తులు శిఖర దర్శనం చేసుకుంటారని తెలిపారు. స్వామి వారి కళ్యాణాన్ని భక్తులు తిలకించేందుకు 12 ఎల్ ఈ.డి స్క్రీన్లు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ తిలకం ఏర్పాట్లు కూడా చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్ కొరకు కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. వైదిక కార్యక్రమాలు అర్చకులు ద్వారా చేపడతారన్నారు దేవాలయంలో విఐపి, శీఘ్ర సాధారణ దర్శనాల కొరకు మూడు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8 వ తేదీ అక్షింతల సేకరణ పంపిణీ కార్యక్ర మాలు, స్వామివారి రథోత్సవం 16 కాళ్ళ మండపం వరకు కొన సాగుతుందన్నారు. 9,10, 11 తేదీలలో గ్రామోత్సవాలు స్వామి వారి దర్శన కార్యక్రమాలు ఉంటాయన్నారు 12వ తేదీ స్వామివారి చక్రవారి సముద్ర స్నానం ఉదయం 8 గంటల నుండి సంప్రోక్షణ స్వామి అర్చన కార్య క్రమాలతో నిర్వహిస్తారని తెలిపారు 13వ తేదీ తెప్పోత్సవం కార్యక్రమం నదీ విహారం మూడు రౌండ్ల తెప్పోత్సవం కార్యక్రమాలను సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఆర్టీసీ అధికారులు భక్తుల సౌకర్యార్థం బస్సులను దేవాలయం వరకు నడిపేందుకు గల అవకాశాలు సాధ్యాసాధ్యులపై ప్రాథమిక సర్వే ఆర్ అండ్ బి ఆర్ టి సి అధికా రులు ద్వారా నిర్వహించడం జరుగుతుందని ఆ ప్రకారం బస్సులు నడపాల్సి ఉంటుందన్నారు. స్నాన ఘట్టాల భక్తుల భద్రత కొరకు మత్స్యశాఖ 4 రిస్క్యూ బోట్లు 100 మంది ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని. స్థానిక పోలీసులు మెరైన్ పోలీసులు సమన్వయంతో భక్తుల శాంతి భద్రతలు పరిరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు దేవస్థానం బయట బారికేడింగులు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీర్లు అంతర్గత రోడ్లు సీసీ కెమెరాలు కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయా లని, పబ్లిక్ అడ్రస్ సిస్టం లైటింగ్ భక్తుల సంచరించే రహదారి పొడవునా ఏర్పాటు చేయడంతోపాటు భక్తుల సౌకర్యార్థం బట్టలు మార్చుకునే షెడ్లు ఏర్పాటు చేయాలన్నారు, కంట్రోల్ రూమ్ నుండి భక్తుల రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు 60 తాత్కాలిక మరుగు దొడ్లు తోపాటుగా త్రాగు నీటి వసతి సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలన్నారు. డిపిఓ పారిశుధ్య కార్యక్రమాలకు పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు రూట్ మ్యాప్స్ షెడ్లు దేవాలయ ప్రాంగణం భక్తుల సౌకర్యార్థం వివిధ మార్గాలను హెచ్చరికలను సూచించే సైనింగ్ బోర్డులు తయారీ తదితర కార్యక్రమాలను ఆర్డిఓ పర్యవేక్షించాలన్నారు. ట్రాన్స్కో వారు నిరంతరాయంగా విద్యుత్ సరఫరాను కొనసాగించాలని అదే విధంగా ప్రత్యామ్నాయ జనరేటర్ ఏర్పాట్లు కూడా చేసుకోవాలని ఆదేశించారు. రథోత్సవానికి వీలుగా మాడవీధులలో విద్యుత్ వైర్లను తొలగించి రథోత్సవం ముగిసిన పిదప విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించాలన్నారు. డి ఎం అండ్ హెచ్ ఓ ఐదు ప్రాథమిక వైద్య శిబిరా లను వైద్యులతో నిర్వహించడంతోపాటు అత్యవసర సేవల ఏర్పాట్లు చేసుకోవాలన్నారు అబ్కారీ అధికారులు మద్యం షాపులను 10 రోజులు పాటు మూసివేయించాలన్నారు భక్తులకు సూచనలు చేసేందుకై జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్సిసి స్కౌట్ విద్యార్థులను ఎంఈఓలను డ్రిల్ మాస్టర్ లను నియమించాలన్నారు.

# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

**ఏలేశ్వరం మండలాధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి**

**ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం**



తెలుగు జాతి ఉన్నంతవరకు డాక్టర్ నటరత్న నందమూరి తారక రామారావు పేరు మారు మోగుతూనే ఉంటుందని ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి బుజ్జి అన్నారు. ఎన్టీఆర్ 29 వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం పెద్దనాపల్లి గ్రామంలో ఆయన నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ఎన్టీఆర్ ను తెలుగుజాతి శక్తిగా, తెలుగుజాతి ముద్దుబిడ్డగా అభివర్ణించారు. సినీ రంగం లోనూ రాజకీయ రంగంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తనదైన ముద్ర వేసుకున్న మహనీయుడు ఎన్టీ రామారావు ఆయన కొనియడారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగుజాతి కి చిరస్మరణీయుడిని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు టిడిపి జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## బీసీల సమస్యల పరిష్కారానికి కులగణనే కీలకం

**బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు.కేసన శంకరరావు పిలుపు**

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం స్థానిక ప్రెస్ క్లబ్ నందు స్థానిక సంస్థలు మరియు చట్టసభలలో బీసీలకు సరైన రిజర్వేషన్ల కేటాయింపులు జరపాలన్నా,వారి అన్ని సమస్యలు పరిష్కరింపబడాలన్నా, కులగణనే కీలకమంటూ,ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకు,ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నా, జాతీయస్థాయిలో రోహిణి కమిషన్ సిఫారసుల మేరకు ఓబీసీల వర్గీకరణ జరపాలన్నా, కుల గణన చేయాల్సిందేనన్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి,ఓబిసి సబ్ ప్లాన్ మేరకు,బడ్జెట్లోనిధులు.కేటాయించి, ప్రత్యేక పథకాలు, రాయితీల ద్వారా,ఓబిసి సమాజం ఆర్థిక అభివృద్ధి చెందించాలన్నా, త్వరలో కేంద్రం జరుపబోయే జనగణలలో,సమగ్ర కులగణన చేయుట ఒక్కటే పరిష్కారమని కేసన అన్నారు.గతంలో మోడీతో పాటు అమిత్ షా, రాజ్యనాథ్ సింగ్ లు,ఈసారి జరిపే జన గణనతో పాటు,ప్రత్యేక ఫార్మేట్ తో,కులం కాలం పెట్టి,దేశంలోని ప్రతి ఒక్కరిని కులంతో సహా లెక్కిస్తామని, వాగ్దానం చేసి ఇప్పుడు తాత్సారం చేయడం తగదన్నారు. అన్ని విధాల వెనుకబడి ఉన్న ఓబీసీలను అన్ని రంగాలలో,అన్ని విధాల అభివృద్ధి చెందించాలన్నా, ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టంలో,బీసీ మహిళకు సబ్ కోటా నిస్తూ సవరణ చేయాలన్నా, కులగణన అవసరమన్నారు.ఓబీసీ ప్రజలందరికీ అన్ని కనీస అవసరాలు,మౌలిక సదుపాయాల కల్పనకు గాని,వ్యవసాయం,వర్తక- వాణిజ్య-పారిశ్రామిక రంగాలలో తగు ప్రాతినిధ్యం మందేలా విధాన రూపకల్పనలు చేయాలన్నా, ఈసారి జరిపే జనగణనతో పాటే సమగ్ర కుల గణన జరపటం ఒక్కటే మార్గం అంటూ శంకరరావు నొక్కి వక్కాణించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మార్కాపురం గౌడ సంఘ అధ్యక్షులు గజా రమణ మార్కాపురం గౌడ భవన్ చైర్మన్ ఇల్లూరి రంగస్వామిబత్తిన శ్రీనివాసరావు , రంగనాయకులు రంగారావు , కంచర్ల వెంకటేశ్వర్లు గాలం కాశయ్య గారు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి మహోత్సవం సందర్భంగా హెల్త్ క్యాంప్

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం ఆర్టీవో ఆఫీస్ నందు రహదారిభద్రత.మాసంసందర్భంగా ఆటో లారీ మరియు లైసెన్సులకు వచ్చిన వారందరికీ ఐ చెకప్ క్యాంపు మరియు ఆరోగ్యం పరీక్షలు నిర్వహించినాము ఈ సందర్భంగా బి .అమర్ నాయక్ ఆర్టీవో మరియు మాధవరావు వాహన.తనిఖీఅధికారిమాట్లాడుతూ వాహనాలు డ్రైవర్లు అందరూ ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని మరియు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని వాహన యజమానులకు మరియు డ్రైవర్ల అందరికీ.జాగ్రత్తలుతెలియపరచడం జరిగినది రహదారి భద్రత మాసవోత్సవము జనవరి నెల 16వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 15వ తేదీ వరకు జరుగుతున్నది. ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఈరోజు వాహనం చోదకులు మరియు ఓనర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినాము ఈ సందర్భంగా ఈ క్యాంపు నందు వందమంది వరకు డ్రైవర్లు మరియు ఓనర్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ సాయి చరణ్ తేజ్ మాట్లాడుతూ వాహనాలు నడుపు వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి మరియు ఆరోగ్యంతో ఎలా ఉండాలి అనే దానిమీద వివరించి నారు మరియు ఎం అంజి కళ్ళ పరీక్షలు మరియు సురభి మహేష్ కుమార్ గాల్యాబ్ పరీక్షలు నిర్వహించినారు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబా నియమ నిబంధనలన్నీ హిందూ సనాతన ధర్మంలోనే భాగమే

**శ్రీ షిరిడి సాయిబాబా ధర్మ పరిరక్షణ సేవ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీనివాస్**

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం పట్టణంలోని నెహ్రూ బజార్ లోపల శ్రీ షిరిడి సాయి ఫంక్షన్ హాల్ నందు శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ రాష్ట్ర కోశాధికారి గోపాలుని హరిహరరావు అధ్యక్షతన విలేకరులసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ షిరిడి సాయిబాబా ఆలయాలు దేశవ్యాప్తంగా ఎన్నో ఉన్నాయని, అటువంటి ఆలయాలలో సాయి సేవకులు సనాతన ధర్మంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవల కాలంలో సాయిబాబా పై అనేక ఆరోపణలు చేయడం సమంజసం కాదని, ఆయన ఒక ముస్లిం అంటూ హేళన చేస్తూ శ్రీ షిరిడి సాయిబాబా సేవకుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కుట్రలు పన్నుతున్నారనే నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సాయిబాబా భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేందుకు ప్రతి జిల్లాలో ప్రెస్మీట్లో పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి ధర్మ పరిరక్షణ సేవా సొసైటీ రాష్ట్ర కోశాధికారి రజిని కుమార్, స్థానిక సాయిబాబా మందిరం అధ్యక్షులు పేరం సత్యనారాయణ ఓరుగంటి మల్లి వెలుదండ సాయి సుబ్బారావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు


**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురంపట్టణంలోని. భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు. మార్కాపురం పట్టణ ఆర్వో బొచ్చు మల్లారెడ్డి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడిగా పాదర్తి ఆంజనేయులు పేరును. ప్రపోజ్ చేయగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ పాదర్తి ఆంజనేయులు పేరును ఏకగ్రీవంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టగా బిజెపి మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్.మొర్రె బోయిన చిన్నయ్య నియోజకవర్గ ఇంచార్జ్ పివి కృష్ణారావు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించడం జరిగింది ఈ సందర్భంగా ఆ పాదర్తి ఆంజనేయులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి కి జిల్లా అధ్యక్షుడు శివారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.మీరిచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉంటానని పట్టణ సమస్యలపై తమ గళాన్ని విప్పుతానని అని ఆయన అన్నారు.

## సబ్ జైల్ ను తనిఖీ చేసిన జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జ్ జి. బాలాజీ మార్కాపురం సబ్ జైలును తనిఖీ చేశారు. అనంతరం ముద్దాయిలతో జైలు ప్రాంగణంలోని పలు సమస్యల గురించి వారిని అడిగి తెలుసుకున్న జడ్జి. దీనితోపాటు ముద్దాయిలలో ఏమైనా కుల వివక్ష ఉందా అని ఆరా తీసిన జడ్జి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లాయరు పైడిమర్రి రామచంద్ర, పార లీగల్ వాలంటరీ షేక్ బాషా మరియు జైల్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జవ్వాజి విజయ భాస్కరరావు ఎన్నిక

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం తర్లుపాడు మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో శనివారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక పట్టాభి రామస్వామి దేవాలయం వద్ద తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎంపిక జరిగింది ఈ ఎన్నికకు బొంతల సుధీర్ పేరం ప్రసాద్ ఎన్నికల అధికారులుగా అధ్యక్షులుగా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కశెట్టి వెంకట జగన్ బాబు వ్యవహరించారు నూతన కమిటీ అధ్యక్షులుగా వేణుగోపాలస్వామి దేవస్థానం ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ప్రధాన కార్యదర్శిగా కసెట్టి రవికుమార్ ఎన్నిక కాబడ్డారు ఆర్యవైశ్య అధ్యక్షులు గా ఎన్నికైన జవ్వాజి విజయ భాస్కర రావును ఆల్ ఇండియా ఆర్యవైశ్య సంఘం ఏపీ జాయింట్ సెక్రటరీ వాసవి సత్ర సభ్యులు పోలేపల్లి జనార్ధన్ శాలువాతో పూల మాలతో సత్కరించారు ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్యులు గాధంశెట్టి శేష గిరి రావు,దోగిపర్తి మల్లికార్జునరావు జవ్వాజి వెంకటేశ్వర్లు ,వాగిచర్ల మోహన రావు,తుమ్మలపెంట సురేష్,సుబ్బారావు, చినమనగొండ సుబ్రహ్మణ్యం తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**ప్రజాభూమి,రామచంద్రాపురం**



తెలుగు జాతిని ప్రపంచ వ్యాప్తం చేసిన గొప్ప ఘనత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దేనని తెలుగు దేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి కొనియాడారు శనివారం మండల కేంద్రము లో దివంగత నేత ఎన్టీఆర్ 29 వ వర్ధంతి ఘనంగా జరిగింది ముందుగా మాజీ ఎంపిపి తానికొండ కేశవులు నాయుడు, చేకూరి జనార్ధన్ చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అన్నదానం చేశారు ఈ సందర్భంగా తిరుమల రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగు దేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకున్న ప్రజా నాయకుడిని తెలిపారు సినీ ప్రపంచంలో పాత్రలకు జీవం పోసిన మహా నాయకులు స్వర్గీయ ఎన్టీఆర్ శ్రీరాముడు గా,శ్రీకృష్ణుడుగా, దుర్యోధనుడిగా,కర్ణుడుగా, పౌరాణిక పాత్రలతో పాటు జానపద,ప్రజలను చైతన్యవంతులుగా,సామాజిక చిత్రాలు అనేక పాత్రలు చేసినా గొప్ప నాయకులు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనే మండల వ్యవస్థను తీసుకువచ్చారు నిరుపేదలకు ఇండ్లు, జనతా వస్త్రాలు,రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం,బడుగు బలహీన వర్గాలకు 33 శాతం రిజర్వేషన్లు,మహిళలకు,తండ్రి ఆస్తిలో హక్కు,అనేక పథకాల ప్రవేశపెట్టి మద్యపానం సంపూర్ణంగా నిషేధించిన ఘనత ఎన్టీఆర్ ప్రభుత్వదేనన్నారు అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన గొప్ప నాయకులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్నబాబు మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఈ ఉమాపతి నాయుడు, కొట్టే నరసింహా రెడ్డి, కోరా హరిప్రసాద్, నాయకులు పసుపులేటి విజయకుమార్ ,ధనంజయులు, కొల్లంగుంట ముని రామిరెడ్డి,కొట్టే ధనుంజయ రెడ్డి,జయచంద్ర నాయుడు, విజయకుమార్ రెడ్డి, జీవరత్నం,కోటీశ్వర రెడ్డి, గరుడాద్రి నాయుడు,సి రవి ప్రసాద్,బి గోపి, సురేష్ నాయుడు, చంద్రబాబు, సుగుణమ్మ ఎన్టీఆర్ అభిమాన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యధాతథంగా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి అధికారులు హజరు కావాలి

**కలెక్టర్ పి ప్రశాంతి**

**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమం లో భాగంగా రాజానగరం మండలం ఎమ్ పి డి వో కార్యాలయం నుంచి హజరు కానున్నట్లు , అదే సమయంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ సోమవారం యధావిధిగా కలక్టరేట్ నుంచే హజరు కావాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.రాజమహేంద్రవరంలోని జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా స్థాయి అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించాలన్నారు. డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి హజరు కావాలని ఆదేశించారు.ప్రజా సమస్యలు పరిష్కారం కోసం వ్యయ ప్రయాసలకోర్చి ప్రజలు మండల కేంద్రంలో పరిష్కారం అయ్యే వాటి పరిష్కారం కోసం జిల్లా కలక్టరేట్ కు రావడం జరుగుతోందని, అదే సమయంలో మండల కేంద్రంలో తక్కువ అర్జీలను స్వీకరించడం గమనించడం జరిగిందన్నారు. ఈక్రమంలో తొలిసారిగా నల్లజర్ల మండలం పిజిఆర్ఎస్ కార్యక్రమం లో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. జిల్లా, డివిజన్ మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తారని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్, ఇతర జిల్లా అధికారులు సోమవారం ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ఫిర్యాదులను కలెక్టరేట్ లో స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.రెవెన్యూ, మునిసిపల్, మండల స్థాయి ప్రజా సమస్యలు పరిష్కార వేదిక లో ఫిర్యాదులు అందచేయాలని కలెక్టర్ తెలియచేశారు. మండల స్థాయి అధికారులు అందరూ మండల ప్రధాన కేంద్రంలో ఒకే చోట హాజరై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. ఇకపై ప్రజలు వారి సమస్యలను స్థానికంగా ఉండే అధికారుల సమక్షంలో పరిష్కారం కోసం సంప్రదించాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనాలే నేటి తరానికి స్ఫూర్తి....!

**ప్రజలే దేవుళ్ళు..సమాజమే దేవాలయం ఇదే మా నినాదం**

**ఎన్టీఆర్ కు ఘన నివాళులు అర్పించిన మంత్రి సుభాష్**

**ప్రజాభూమి,రామచంద్రపురం.**

ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే నిదానంతో తెలుగుదేశం పార్టీ ను స్థాపించి రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొచ్చి, తెలుగువాడి కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి సాటి చెప్పిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ దివంగత నందమూరి తారక రామారావు ఆశయ సాధనలో నేటితరం ముందుకు సాగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఏ మేరకు శనివారం స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా, అందరి అన్నగా స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయ మని అన్నారు. పేదలకు కిలో 2 రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన గొప్ప నేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4 వేలు పింఛన్, మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛన్ ఇస్తూ వారిని దత్త పుత్రులుగా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనతో రాష్ట్రం తిరోగమన దిశగా వెళ్ళిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక మూలాలు దెబ్బతిని నష్టపోయామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించి ముందుకు సాగిపోతున్నామన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్ఫూర్తిని భవిష్యత్తులో కుడా కొన సాగిస్తూ, రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి సుభాష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం , కూటమి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి.

**టిడిపి మండల కన్వీనర్ జయప్ప**

**ప్రజా భూమి, లేపాక్షి**



ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివని లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్లు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన లేపాక్షిలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్టీఆర్ బాటలోనే నడుస్తున్నారన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారుతి ప్రసాద్, ఎంపీటీసీ గంగాధర్, సిరివరం క్రిష్టప్ప,చంద్రశేఖర్ గౌడ్, సూర్య ప్రకాష్, రామాంజనమ్మ,బయన్నపల్లి రవి, తిప్పారెడ్డి లతోపాటు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# లేపాక్షిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్.

**ప్రజాభూమి, లేపాక్షి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం మండల కేంద్రమైన లేపాక్షి లోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో సిహెచ్ఓ సీతాలక్ష్మి, ఆధ్వర్యంలో జరిగింది. ఇకపై ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా సిహెచ్ఓ మాట్లాడుతూ, రెండవ అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రంతోపాటు పరిసర ప్రాంతాలను కూడా శుభ్రం చేయడం తమ విధిగా భావించాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ ఇళ్లతో పాటు తమ బిడ్డలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తే గ్రామాలు మరింత పరిశుభ్రంగా ఉంటాయని, అలాంటి గ్రామాలు దూరంగా వ్యాధులకు దూరంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సౌభాగ్య, అంగన్వాడీ కార్యకర్త సంపూర్ణమ్మ, సహాయకురాలు నేత్రావతి, ఆశ వర్కర్ల తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులతో స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేయించారు.

# "అనంత" ఆర్టీసీ బస్టాండ్ దుకాణాల్లో అధిక ధరలు

**లీగల్ మెట్రాలజీ అధికారికి ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కమిటీ ఫిర్యాదు**

**ప్రజాభూమి, అనంతపురము**



నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దుకాణాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా జిల్లా కమిటీ నాయకులు లీగల్ మెట్రాలజీ అధికారులకు ఫిర్యాదు చేశారు. శనివారం వారు ఈగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ గౌస్ మొద్దీన్ కు ఈ మేరకు ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కె.ఆల్తఫ్ మాట్లాడుతూ, "నిత్యము ప్రయాణికులతో కిటకిటలాడే ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల అవసరాల కోసం దుకాణాలను ఏర్పాటు చేశారు. అయితే వీటిలో రేటు కంటే ప్రయాణికుల నుంచి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. దీనిపై స్థానిక డిపో మేనేజర్ కు, రీజనల్ మేనేజర్ కు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ద్వారా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సంబంధించిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కనుక అధిక ధరల విషయంలో తక్షణం చర్యలు తీసుకోవాలి" అని ఫిర్యాదులో పేర్కొన్నామన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు స్పందిస్తూ.. వెంటనే తనిఖీలను ప్రారంభిస్తామని, భవిష్యత్తులో అలా జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు కె.సుబ్బరాయుడు, కోశాధికారి టీవీ రెడ్డి, ప్రచార కార్యదర్శి కే. ఎల్ ఎన్.ప్రసాదు పాల్గొన్నారు.

# వీరభద్రాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం

**ప్రజాభూమి, లేపాక్షి**



ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ సూచన మేరకు లేపాక్షి పీహెచ్సీ వైద్యాధికారి వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. ఆలయానికి ప్రతి శని ,ఆదివారాల్లో పర్యాటకులు,భక్తులు వేల సంఖ్యలో రావడం జరుగుతోంది.ఆలయానికి వచ్చే పర్యాటకుల అత్యవసర వైద్యానికి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని జిల్లా ఉన్నతాధికారులతో చైర్మన్ రమానందన్ చర్చించారు. అందుకు స్పందించిన జిల్లా వైద్య అధికారులు ఆలయ ప్రాంగణంలో శని, ఆదివారాల్లో మెడికల్ క్యాంప్ నిర్వహించే విధంగా పీహెచ్సీ వైద్యాధికారిని ఆజ్ఞాపించారు. ఆలయ ప్రాంగణంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పర్యాటకులు చైర్మన్ రమానందన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్టీఆర్ కలలు సిబిఎన్ తో సాకారం – తుమ్మలమనోహర్

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



గ్రామ స్వచ్ఛత, స్వర్ణాంధ్ర సాధన ఎన్టీఆర్ కలలు వాటి సాధన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సాధ్యమవుతుందని ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆపార్టీ కన్వీనర్ కరణం ప్రభాకర్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ కు గుండు నందు విగ్రహానికి పూలమాలలువేసి, పూజలు నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు ప్రభాకర్, రమేష్ బాబు, కోట్ల బాబి, తుమ్మల సూరి చీరలు పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి కూడు గూడు నీడ కల్పించడంలో ఎన్టీఆర్ జనతా వస్త్రాలు పక్కా ఇల్లు, రూ.2 కె కిలో బియ్యం పథకాలు ప్రవేశపెట్టడమే గాక రెడ్డి కరణాల వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తెచ్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ పిరా, నాగలగుబ్బల సూర్యశేఖర్, పైపేడు శీన, నాగిరెడ్డి, వెలుగు నరసింహులు, ఉత్తమ నాయుడు, మాలపాటి వెంకటస్వామి, నారాయణస్వామి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిగుబ్బ సీహెచ్సీలో స్వచ్ఛ దివస్

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



మండల కేంద్రమైన ముదిగుబ్బ ఆరోగ్య కేంద్రంలో శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పెరిగిన పిచ్చి మొక్కలను పెరికివేసి చెత్తాచెదారాన్ని సిబ్బంది తొలగించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ పై ర్యాలీ నిర్వహిస్తూ ఆరోగ్య సూత్రాలు స్వచ్ఛభారత్ నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ సరస్వతి, ఐసిటిసి కౌన్సిలర్ వెంకటనారాయణ, సూపర్వైజర్లు విజయ కుమారి, భాస్కర రెడ్డి, ఏఎన్ఎం హెల్త్ అసిస్టెంట్లు, ఆశవర్కర్లు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై ర్యాలీ

**ప్రజాభూమి, ముదిగుబ్బ**



స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ సందర్భంగా ముదిగుబ్బ జాతీయ రహదారిపై పంచాయతీ కార్యదర్శి మంజులాదేవి ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాన్ని స్వచ్ఛ అందంగా మార్చేందుకు ప్రజలందరూ నడుం బిగించాల్సిందిగా ఎంపీడీవో దివాకర్ కోరారు. మనం పని చేసే చోట ఇళ్ల వద్ద శుభ్రత పాటిస్తూ స్వచ్ఛమైన వాతావరణం గా మార్చుకుంటే తద్వారా ఆరోగ్యంగా ఉండొచ్చని అప్పుడే స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకునేందుకు అవకాశం ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో చెత్తకుప్పలు లేని సమాజంగా చూడాలంటే ఇంటింటా చిత్తవేయకుండా స్వచ్ఛభారత్ సిబ్బంది వచ్చినప్పుడే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలములోని వివిధ శాఖల అధికారుల తోపాటు సర్పంచ్ లక్ష్మీదేవి, టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు, తుమ్మల సూరి, నాగలగుబ్బల సూర్యశేఖర్, కోట్ల బాబ్జి, ఉత్తమ నాయుడు, మాలపాటి వెంకటస్వామి, పైపేడు శీన, మహబూబ్ పీరా తదితరులు పాల్గొన్నారు.

# పోస్టులేని చోటికి ఏసీపీ బదిలీ...!!

**–పెనుకొండ టిపిఓగా రెహమాన్**

**–టౌన్ ప్లానింగ్ లో విచిత్ర బదిలీలు**

**–'పురం' మున్సిపాలిటీలో రెండు కీలక పోస్టులు ఖాళీ**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**




అనుకున్నదే తడువుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీలు జరుగుతున్నాయి. కనీసం ఆ స్థాయి పోస్టు ఆ మున్సిపాలిటీలో ఉందా లేదా అన్న ఆలోచన సైతం లేకుండా బదిలీలు చేసినట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా పేరుపొంది ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న హిందూపురం మున్సిపాలిటీలో రెండు కీలక పోస్టులు ఖాళీపడ్డాయి. హిందూపురం మున్సిపాలిటీలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా పనిచేస్తున్న సునీల్ ను మడకశిర నగర పంచాయతీకి బదిలీ చేశారు. ఈ మేరకు టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కేవలం సెలక్షన్ గ్రేడ్, కార్పొరేషన్ లలో మాత్రమే ఉన్న ఏసీపీ పోస్టులకు సంబంధిత హోదా కలిగిన అధికారులు మాత్రమే నియమించాల్సి ఉంటుంది. అయితే కేవలం నగర పంచాయతీగా ఉంటున్న మడకశిరకు సునీల్ ను బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారుతోంది. అదేవిధంగా గతంలో ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారిగా పని చేస్తున్న రెహమాన్ ను మడకశిర నగర పంచాయతీ కు డిప్యూటేషన్ పై పంపడం జరిగింది. అయితే గత 20 రోజుల క్రితం ఆ డిప్యూటేషన్ రద్దు కాగా తిరిగి ఆయన హిందూపురం మున్సిపల్ టిపిఓగా బాధ్యతలు స్వీకరించేందుకు ఇక్కడికి వచ్చారు. కారణాలేమో తెలియదు గాని ఆయన ఇక్కడ జాయిన్ చేసుకోలేదు. ఇటీవలే ఇక్కడ ఆయన టిపి ఓ గా బాధ్యతలు తీసుకోగా వెను వెంటనే రెహమాన్ ను పెనుకొండ నగర పంచాయతీ కి డిప్యూటేషన్ పై బదిలీ చేశారు. అప్పట్లో రెహమాన్ ను ఇక్కడి నుంచి బదిలీ చేయాలన్న ఉద్దేశంతోనే మడకశిర నగర పంచాయతీకి డిప్యూటేషన్ పై పంపినట్లు అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా గుర్తింపు పొందిన హిందూపురం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రెండవ అతిపెద్ద పట్టణంగా ఉండగా పట్టణ ప్రణాళిక విభాగం లో అధికారులను నియమించకుండానే ఉన్న అధికారులను డిప్యూటేషన్ పై బదిలీ చేయడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. అక్రమ కట్టడాలను గుర్తించేందుకు టౌన్ ప్లానింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుంది. అయితే అవేమీ పట్టించుకోకుండా ఉన్నతాధికారులు ఇలా బదిలీ చేయడంపై సర్వత్ర విమర్శల వ్యక్తమవుతున్నాయి. ఏదేమైనా పోస్టులు లేని చోట అధికారులను బదిలీ చేయడం విమర్శలకు దారి తీస్తోంది. అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ స్థానం పదిలం

**–ఘనంగా నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు**

**–ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**

**ప్రజాభూమి,హిందూపురం టౌన్**



రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు ప్రతి తెలుగు వారి గుండెల్లో ఇప్పటికీ, ఎప్పటికీ పదిలంగా ఉంటాయని టిడిపి నేతలు పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఎన్టీఆర్ సర్కిల్ తారకరామారావు సర్కిల్స్, పాండురంగ నగర్ ఎన్టీఆర్ పార్క్, బెంగళూర్ రోడ్డు సూగురు, మిట్టమీదపల్లి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర్ రహే, జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ, హిందూపురం ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి జరిగిందంటే ఎన్టీఆర్ తోనే సాధ్యమైందన్నారు. తెలుగుజాతి కీర్తి మణిమాణిక్యం దేశ, రాష్ట్ర రాజకీయాలలో నూతన ఒరవడిని సృష్టించి బడుగు, బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు రాజకీయ ప్రదాతగా సినీ వినీలాకాశంలో ఎప్పటికీ ధ్రువతార అన్నారు. ప్రతి తెలుగు వాడి గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అన్నారు. హిందుపురాన్ని తన సొంత పుట్టిల్లు గా భావించి, పురప్రజలకి విశిష్ట సేవలు అందించారని, ఆయన వేసిన పునాదే ఈ కంచుకోట అని అన్నారు. ఆయనను స్మరిస్తూ ఆయన ఆశయాలును తనయుడు నందమూరి బాలకృష్ణ ముందుకు తీసుకెళ్తున్నారని, పుర ప్రజలకు సేవా స్ఫూర్తితో పనిచేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ నేర్పిన క్రమశిక్షణ, అంకిత భావం పార్టీ శ్రేణులు అనుసరిస్తున్నారన్నారు.ఇదే సందర్భంగా ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు, బంధువులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, పట్టణాధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎంఎస్ షఫీవుల్లా, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, మంజుళ దుర్గానవీన్, హరీష్, నాగేంద్ర, నాయకులు అమరనాథ్, ప్రెస్ వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, సుమో సీనా, కురుబ మలికార్జున, మురళి, మోద శివ, పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు శివ శంకర్, తెలుగు మహిళలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, అరుణమ్మ, గీతమ్మ, గంగమ్మ, ఐటీడీపీ అధ్య క్షుడు నజీర్ అహ్మద్, శ్రీనివాసులు, అంజాద్, రఫిక్ భాషా, ఫక్రోద్దీన్, దాదా ఖాన్, సునిల్, గంగాధర్, నాగార్జున, కొట్నూర్ నాగభూషణం, సెల్ పాయింట్ నూరూల్లా, ముబారక్, షబ్బీర్ తో పాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

**నివాళులు అర్పించిన కళాకారులు:**పట్టణంలోని ఘంటసాల కళామందిరం ఆధ్వర్యంలో కళాకారులు ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఇందిరా పార్కులో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సినీ రంగ పరిశ్రమకు చేసిన సేవల గూరిం చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కళామందిరం కార్యదర్షి లోకేష్, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, నరసింహులు, నారాయణ, అంజినరెడ్డి, అంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం పట్టణంలోని రహమత్ పురంలో అక్రమ సంబంధం బయటపడుతుందన్న కారణంతో ప్రియుడితో కలిసి కట్టుకున్న భర్త అల్లా బకాష్ (35) భార్య తబస్సుం హత్య చేసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల మేరకు రహమత్ పురంలో అల్లా బకాష్, భార్య తబస్సుంలు నివాసం ఉంటున్నారు. అదే ప్రాంతానికి చెందిన నదీమ్ తో తబస్సుం గత కొన్నాళ్లుగా అక్రమ సంబంధాన్ని పెట్టుకుంది. శుక్రవారం రాత్రి భర్త లేకపోవడంతో ప్రియుడు నదీమ్ తో ఇంట్లో కలిసి ఉన్నారు. శనివారం తెల్లవారుజామున అల్లా బకాష్ అనే ఇంటికి వచ్చాడు. తమ అక్రమ సంబంధం ఎక్కడ బయటపడుతుందోనని భర్త అల్లాబకాష్ ను ఇద్దరు కలిసి హత్య చేసి, అక్కడి నుంచి పరారీ అయ్యారు. శనివారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం సంఘటన స్థలాన్ని పరిశీలన చేసి, కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్ట్ మార్టు నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హత్యకు పాల్పడిన వారిని త్వరలో అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు.

# "అనంత" జిజిహెచ్ క్యాజువాలిటీ భవన పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వండి

**బిపిసిఎల్, హెచ్పీసీఎల్, ఓఎన్జిసి ఉన్నతాధికారులకు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి..**

**వారి నుంచి సానుకూల స్పందన వచ్చిందన్న ఎంపీ**

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము/ముంబై**



అనంతపురము ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని అత్యవసర వైద్య విభాగం (క్యాజువాలిటీ) వార్డు పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బిపిసిఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్పీసీఎల్), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్జిసి) ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ముంబైలో బీపీసీఎల్ సిఎండీ, హెచ్పీసీఎల్, ఓఎన్జీసీ ఉన్నత అధికారులను కలిసే అవకాశమొచ్చింది. ఈ సందర్భంలో అనంతపురం ప్రభుత్వ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవల అవసరాలను తీర్చేందుకు క్యాజువాలిటీ వార్డు పునర్నిర్మాణానికి రూ. 1కోటి సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని శనివారం ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు.

తన ప్రతిపాదనకు బీపీసీఎల్ సిఎండీ సానుకూలంగా స్పందించడం సంతోషకరమని, త్వరలోనే నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని ఎంపీ పేర్కొన్నారు. అలాగే, హెచ్పీసీఎల్, ఓఎన్జీసీ సంస్థలు కూడా వాటర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం నిధులను సమకూర్చేందుకు అంగీకరించడం శుభవార్త అని తెలిపారు. క్యాజువాలిటీ వార్డు అభివృద్ధి ద్వారా అత్యవసర వైద్య సేవల ప్రాముఖ్యతను మరింత బలపరుస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆధునిక వైద్య పరికరాలు, తక్షణ వైద్య సహాయం అందించే విభాగం బలపడడం అత్యవసరమని అభిప్రాయపడ్డారు. అందరికీ మెరుగైన వైద్య సేవల కల్పన తన ప్రధాన లక్ష్యమని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమవ్వడానికి అందరి సహకారం, ఆశీర్వాదాలు కావాలని కోరారు.

# భూసేకరణ పై విజిలెన్స్ అధికారి విచారణ

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



గత ప్రభుత్వం జగనన్న కాలనీల ఏర్పాటు కోసం జరిగిన భూసేకరణ పై శనివారం తహసిల్దార్ కార్యాలయంలో విజిలెన్స్ సిఐ జమాల్ బాషా విచారణ చేపట్టారు. పట్టణ సమీపంలోని కొటిపి, కొట్నూరు సమీపంలో జగనన్న కాలనీలను ఏర్పాటు చేశారు. దీనికోసం 16 మంది రైతుల నుంచి కొట్నూరు వద్ద 20 ఎకరాలు, కొటిపి వద్ద సుమారు 12 ఎకరాలను కాలనీల ఏర్పాటు కోసం భూసేకరణ చేపట్టడం జరిగింది. దీనికి నష్టపరిహారంగా అప్పటి ప్రభుత్వం కొటిపి వద్ద సేకరించిన భూమికి ఎకరాకు రూ.18 లక్షలు, కొట్నూరు వద్ద ఉన్న భూమికి రూ.30 లక్షలు రైతులకు నష్టపరిహారంగా అందించింది. దీనిపై రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందిందా, ఎంత అందింది, నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేశారా, ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఏమైనా ఉందా అన్న కోణాలపై ప్రతి రైతును అడిగి వివరాలను విజిలెన్స్ సిఐ జమాల్ బాషా విచారణ చేసి, నమోదు చేసుకుని వారి నుంచి సంతకాలు సేకరించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత

**–స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్ లో మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సూచించారు. శనివారం స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని గాంధీ సర్కిల్ లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ సర్కిల్, మార్కెట్ ప్రాంతాలతో పాటు రహమత్ పురం, ఆహ్మద్ నగర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ సంఘం శ్రీనివాసులతో పాటు టిడిపి నాయకులు రోడ్లను శుభ్రం చేయడంతో పాటు మురుగు కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే హిందూపురం పట్టణాన్ని పరిశుభ్రమైన పట్టణంగా మార్చి మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో మున్సిపల్ సిబ్బంది పని చేయాలని సూచించారు. ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్రా – స్వచ్ఛ దివస్ కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. స్వచ్ఛఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ తదితర ప్రదేశాల్లో కార్యక్రమం ద్వారా శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతి ఒక్కరూ అవగాహన ఉండాలని, ప్లాస్టిక్ రహిత పట్టణంగా నిర్మించే దిశగా అడుగులు వేద్దామన్నారు. ఒక్కో నెల ఒక్కో ప్రాంతంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ పట్టణాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుదామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్త ను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ప్రతి పక్షనేత, టిడిపి పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ డిఈ మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, మంజుళ, మున్సిపల్ ఉద్యోగులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎల్.ఐ.సి.జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించాలి

**–జీఎస్టీ భారాన్ని తొలగించండి**

**–ఎల్ఐసిఉద్యోగుల సంఘం నాయకులు**

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని సంబంధిత ఉద్యోగుల సంఘం హిందూపురం బ్రాంచ్ అధ్యక్షులు యల్. చంద్రకళ, ప్రధాన కార్యదర్శి కె. రమేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. శనివారం వారు మాట్లాడుతూ, 245 ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాల నుంచి ప్రజలను కాపాడేందుకే వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసి ని ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసి బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ఉందన్నారు. గత 69 ఏళ్లుగా ప్రజల సొమ్ము, ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ ఐ సి సంస్థ, దేశ ఆర్థిక వ్యవస్థలో రూ.51 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, అనుక్షణం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం పనిచేస్తోందన్నారు. ఆరోగ్యం, బీమా ప్రతి భారతీయుడికి కనీస అవసరాలని హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ భారాన్ని పూర్తిగా తొలగించాలని కోరారు. ఎల్ఐసి సంస్థకు వెన్నెముకలుగా ఉన్న 14 లక్షల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వా రి సంఘాలతో చర్చించి పరిష్కరించాలని కోరారు. దేశవ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పనిభారం పెరిగిందని, తక్షణం క్లరికల్, సబ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## జనవరి 20 బిగ్ బిజినెస్ డే విలువును జయప్రదం చేయండి

ఎల్ఐసి దేశవ్యాప్తంగా ప్రత్యేక వ్యాపార దినంగా జనవరి 20ని ప్రకటించిందని, ఈ పిలుపును జయప్రదం చేయాలని వారు కోరారు. అనేక ఆకర్షణీయమైన నూతన పాలసీలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎల్ఐసి లో పాలసీలు తీసుకోవాలని, తద్వారా తమ కుటుంబాలకు బీమా రక్షణ, దేశ ఆర్థిక వ్యవస్థ కు స్వావలంబన కల్పించాలని వారు కోరారు. బీమా రక్షణకు, రాబడికి, సేవలకు, చెల్లింపులకు నికరమైన ప్రభుత్వ హామీ ఉండడం ఎల్ఐసి ప్రత్యేకతని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135,5TH CROOS,SAINAGAR,ANANTAPUR-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135,5TH CROOS,SAINAGAR,ANANTAPUR-515001, Andhra Pradesh. Editor :K.PURUSHOTHAMAKUMAR. Cell :9110780469/ 9502116677

# చీపురు పట్టి.. రోడ్లు ఊడ్చి..

**నగరంలోని ఓల్డ్ టౌన్ లో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**ఉదయాన్నే రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే, అధికారులు**

**నగరంలో పరిశుభ్రత పరంగా త్వరలోనే మార్పులు చూస్తారన్న ఎంఎల్ఏ**

**ప్రజలు కూడా బాధ్యత తీసుకుంటేనే ఏదైనా సాధ్యమన్న ఎమ్మెల్యే**

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**



స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. ఈ సందర్భంగా పరిశుభ్రతపై అందర్నీ కదిలించారు. శనివారం ఉదయం స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఓల్డ్ టౌన్ లో పర్యటించారు. ట్రైనీ కలెక్టర్ వినూత్న, అధికారులు, మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున రెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో కలసి గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వచ్ఛతపై ప్రజలు, సచివాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. చెత్తను ఎత్తి ట్రాక్టర్లలో వేశారు. స్థానికంగా ఉన్న దుకాణదారులకు, తోపుడుబండ్ల వారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. "మీరు ఎక్కడబడితే అక్కడ చెత్త, ఇతర పండ్ల వ్యర్థాలు రోడ్డుపై వస్తే అది ఎంత అపరిశుభ్రంగా మారుతుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇక నుంచి ఇలాంటి వాటిని సహించేది లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ఉంటుందన్నారు. నగరపాలక సంస్థ కొత్తగా మున్సిపల్ కమిషనర్ గా వినూత్న రావడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో ఇప్పటికే పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోందన్నారు.




మీ ఇంటికి–మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా చాలా సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. పరిశుభ్రత, పారిశుద్ధ్యం మెరుగుపడాలంటే అది అధికారుల వలనే కాదని.. ప్రజలు కూడా దీనిని బాధ్యత తీసుకోవాలన్నారు. స్వీయ పరిశుభ్రత చాలా అవసరం అని ఎమ్మెల్యే దగ్గుపాటి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ విష్ణు మూర్తి, ఈఈలు సాఖీర్, రాధాకృష్ణ, ఎన్విరాల్మెంట్ ఇంజనీర్ నరసింహ, డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, కార్పొరేటర్ జనబలం బాబా, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహ, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, వాల్మీకి ఫెడరేషన్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మాజీ కార్పొరేటర్లు రాజారావు, సరిపూటి రమణ, పావురాల శేఖర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలార్ అహ్మద్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మహిళా నాయకురాలు వడ్డే భవాని, కంటాదేవి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైపుద్దిన్, తెలుగుదేశం పార్టీ నాయకులు సుంకన్న, రూపనగుడి రవి కుమార్, మదుసూధన్ గౌడ్, ఈడిగ నాగభూషణం, హేమంత్, శిరిసాల రాంబాబు, జోగి రాజేంద్ర, మాజీ ఎంపిపి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ అనంతపురం జిల్లాగా తీర్చిదిద్దుదాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**

**స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్ లో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కలెక్టర్**

**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము (ఉరవకొండ)**



జిల్లాలో స్వచ్ఛ అనంతపురం జిల్లాగా తీర్చిదిద్దుదామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ లో భాగంగా శనివారం ఉరవకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ గా పాటించడంలో భాగంగా మూడవ శనివారం ఉరవకొండ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ గా పాటించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి ఈరోజు జిల్లాలో ప్రతి గ్రామంలో, ప్రతి వార్డు నందు కూడా స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించడంజరుగుతున్నదని, నియోజకవర్గ స్థాయిలో ప్రజాప్రతినిధులు తో కలిసి మనవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, ఇది చాలా మంచి కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.



ఈ కార్యక్రమానికి ఏప్రిల్ నాటికి ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించి.. పొడి చెత్త, తడి చెత్తను సేకరించి, చెత్త నుండి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ల ను ప్రారంభించబోతున్నామన్నారి.ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వాములు కావాలని, అలాగే జిల్లాలోని ఉద్యాన వన పంటల సాగు చేసేటప్పుడు ప్యాకింగ్ ప్లాస్టిక్ పేపర్లను డంప్ చేస్తున్నారని, అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలయందు పనిచేసే చోట ఇంటిగ్రేటెడ్ హౌస్ హోల్డ్ టాయిలెట్స్ ఇంటిగ్రేటెడ్ సేనిట్రీ కాంప్లెక్స్ ఉండేలా చూడాలని, జిల్లాను స్వచ్ఛ అనంతపూర్ జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు.ఉరవకొండ తాసిల్దార్ కార్యాలయము, ఎంపీడీవో కార్యాలయం ఆవరణయందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఒక్కొక్కదానికి రూ.72,629 వేల చొప్పున రూఫ్ రెయిన్ వాటర్ హెరోస్టింగ్ ట్యాంకును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ ఎంపీడీవో కార్యాలయం జిల్లా కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం పలు కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅనంతపురం–ఉరవకొండ టవర్ క్లాక్ సర్కిల్ నందు మానవహారంగా ఏర్పడి ప్రజా ప్రతినిధులు, పరిశుద్ధ కార్మికులు, వైద్య సిబ్బంది, తదితరుల తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో, జిల్లా పరిషత్ సీఈవో ,బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిపిఓ నాగరాజు,ఎమ్మార్వో మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, ఐసిడిఎస్ శ్రీదేవి, ఈ ఓ ఆర్ డి సతీష్ కుమార్, ఉరవకొండ ఈవో గౌస్ సాహెబ్, ఏపీవో విమల, సర్పంచ్ లలిత, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ను పరిశుభ్రంగా ఉంచాలి

**కలెక్టరేట్ లో "స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్"**

**– జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**ప్రజాభూమి, అనంతపురము**



స్థానిక కలెక్టరేట్ లో "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్"లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం కలెక్టరేట్ లో "స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లోని రికార్డు రూములను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ తనిఖీ చేసి, అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అధికారులు, ఉద్యోగులందరి చేత స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞను జాయింట్ కలెక్టర్ చేయించారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పని చేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామంటూ జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ లో భాగంగా కలెక్టరేట్ ని శుభ్రం చేస్తున్నామన్నారు. కార్యాలయంలోని ఫైల్స్ ను, కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలెక్టరేట్ లోని వివిధ సెక్షన్ లలో, జిల్లా ట్రెజరీ కార్యాలయం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డిఎస్ఓ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ఉపయోగించని వాహనాలను డిస్పోస్ చేయాలన్నారు. "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్"లో భాగంగా కొత్త సంవత్సరం – పరిశుభ్రత ప్రారంభం అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎ.మాలోల, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మహాలక్ష్మి టెక్స్ టైల్స్ అధినేత త్రిలోక్ చంద్ జైన్ మృతి

**నివాళులర్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ప్రజాభూమి, అనంతపురము**



నగరంలోని పాతూరునందున్న మహాలక్ష్మి టెక్స్ టైల్స్ అధినేత త్రిలోక్ చంద్ జైన్ అనారోగ్యం కారణంగా శనివారం ఉదయం మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జైన్ నివాసానికి వెళ్లి త్రిలోక్ చంద్ జైన్ భౌతికకాయానికి పులమాలలు వేసి నివాళులు అర్పించార. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఎన్టీఆర్.. హిమాలయ శిఖరం

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**



**నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం**

**ఆర్ట్స్ కళాశాల, జడ్పీ, అర్బన్, జిల్లా కార్యాలయాల వద్ద జనసంద్రం**

**దగ్గుపాటి ఆధ్వర్యంలో నగరంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు**

**నేటి సంక్షేమ పథకాలకు స్ఫూర్తి ఎన్టీఆరే.. ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం : జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్**

**ప్రజాభూమి బ్యూరో అనంతపురము**

ఎన్టీఆర్ అనే పేరే ఒక సంచలనమని, ఆ పేరు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా అర్బన్ టీడీపీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ తర్వాత ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం, జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున వర్ధంతిని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వందలాది టీడీపీ శ్రేణులు తరలిరావడంతో అక్కడ రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ఎక్కడ విన్నా జోహార్ ఎన్టీఆర్ నినాదాలే వినిపించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం 42 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ పార్టీ స్థాపించి..9నెలల్లోపే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్టీఆర్ ను మించిన నాయకుడు కాని నటుడు మరొకరు లేరని.. ఇక భవిష్యత్ లో కూడా రాలేరన్నారు. బడుగు, బలహీన వర్గాలను చట్ట సభలకు పంపి రాజకీయం చైతన్యం తీసుకొచ్చారన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం తీసుకొచ్చి, సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు. ఎన్టీఆర్ మరణం తర్వాత కష్టకాలంలో చంద్రబాబు ఆ బాధ్యతలు తన భుజ స్కందాల మీద వేసుకున్నారన్నారు. ఆ రోజు నుంచి నేటి వరకు పార్టీని ఎన్నో మెట్లు ఎక్కించారని వివరించారు. కోటి సభ్యత్వాలు దేశంలో ఒక్క తెలుగుదేశం పార్టీకి తప్ప ఏ రాజకీయ పార్టీకి లేవని.. నారా లోకేష్ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టించామన్నారు. కార్యకర్తల జీవితానికి భరోసా ఇచ్చేలా సభ్యత్వాల నమోదు ఉందన్నారు. ఇదంతా ఆ రోజు ఎన్టీఆర్ పార్టీ పెట్టడం వలననే ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ స్ఫూర్తితో తామంతా ముందుకు సాగుతామన్నారు.




**సేవా కార్యక్రమాలు నిర్వహణ:** ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ నగర్ లోని గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దోమతెరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అక్కడ పేదల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్న తర్వాత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా భోజనం వడ్డించారు. పార్టీ శ్రేణులు కూడా నగరంలోని 50 డివిజన్లతో పాటు నాలుగు పంచాయతీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రపంచ ఆర్థిక సదస్సులో 'బ్రాండ్ ఎపి'కి ప్రమోషన్

**రేపు దావోస్ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు**

**WEF లో ప్రపంచ బిజినెస్ దిగ్గజాలతో సిఎం చంద్రబాబు సమావేశాలు**

**కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలు వివరించి పెట్టుబడిదారులకు ఆహ్వానం**

**ఆదివారం రాత్రి 1.30 గంటకు ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు ముఖ్యమంత్రి బృందం**

**నాలుగు రోజుల పర్యటనలో WEFసెషన్స్ లో, చర్చా కార్యక్రమాల్లో పాల్గొననున్న సిఎం**

**ప్రజాభూమి,అమరావతి**

బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు వెళుతున్నారు. ప్రపంచ బిజినెస్ దిగ్గజాలు వచ్చే ఈ సదస్సులో భాగస్వాములు అవ్వడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సిఎం చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఎపిలో పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పారిశ్రామిక దిగ్గజాలతో ఉన్న పరిచయాలు, గతంలో సాధించిన విజయాలు కారణంగా 7 నెలల కాలంలోనే పెద్ద సంఖ్యలో పెట్టుబడుల వచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తల్లో నమ్మకాన్ని కల్గించిన చంద్రబాబు... పెట్టుబడుల విషయంలో ఒక పాజిటివ్ వాతారణాన్ని తీసుకురాగలిగారు. దీంతో దేశంలోని ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్ల కు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బిపిసిఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభం కానున్నాయి.

**జాబ్ ఫస్ట్ విధానం**

ఎన్నికల్లో ప్రకటించినట్లు 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల సాధన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన టాస్క్ ఫోర్స్ కు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టు బడుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకుని నిలబడేందుకు ప్రభుత్వం దాదాపు 15కు పైగా కొత్త పాలసీలను ప్రకటించింది. %జీూదీ ఖీ×=ూ% విధానంతో తెచ్చిన ఈ కొత్త పాలసీలతో పెట్టుబడుదారులను ఆకర్షిస్తోంది. ఇండస్ట్రియల్ డవల్మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఈ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, ప్రైవేటు పార్క్ పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, సెమికండ్టర్ పాలసీ, డ్రోన్ పాలసీ, డాటా సెంటర్ పాలసీ,స్పోర్ట్స్ పాలసీలు, టూరిజంకు పరిశ్రమ హోదా వంటి నిర్ణయాల ద్వారా పెట్టుబడుల కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఈ అంశాలను దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించి పెట్టుబ బడుల కోసం నెట్వర్క్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉంది. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్థవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సిఎం దావోస్ పర్యటనను వేదికగా చేసుకోబోతున్నారు.

**రాత్రి ఢిల్లీ నుంచి జ్యూరిచ్ కు సీఎం బృందం**

ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్లనున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. డిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో తన బృందంతో జ్యూరిచ్ కు చేరుకుంటారు. ముందుగా జ్యూరిచ్ లో ఉన్న ఇండియన్ అంబాసిడర్ తో భేటీ అవుతారు. అనంతరం హిల్టన్ హోటల్ లో 10 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారు. తరువాత అక్కడి నుంచి హోటల్ హయత్ లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు దయాస్పోరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై వారితో చర్చిస్తారు. ఎపిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలి రోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్ లో సిఎం పాల్గొంటారు. తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్ తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హోటల్ కు చేరుకుంటారు. రెండవ రోజు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్ లతో రెండో రోజు ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. యుఎఈ ఎకానిమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్ తో సిఎం సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్ : వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్స్ట్ వేవ్ పైనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమోరో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఎపి పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు బిజినెస్ టైకూన్ లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్ తో పాటు... నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సిఎం బృందంలో పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్, ఐటీ మంత్రి నారా లోకేష్ తో పాటు ఇండస్ట్రీ శాఖ అధికారులు, ఇడిబి అధికారులు ఉన్నారు. 4 రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఎపి ప్రమోషన్ తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సిఎం ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్దరణతో మళ్లీ రాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్రం ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.